


# శివసూర్య

SHIVA SURYA TELUGU DAILY

RNI APTEL : 2023/88704

తెలుగు దిన పత్రిక








కర్నూలు సంపుటి : 03, సంచిక : 313 ఛీఫ్ ఎడిటర్.. పేజిలు : 08, వెల రూ. 2రూ/ గురువారం - 16 - జులై - 2026

Published From Kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa,


### ఉపఎన్నిక ముందు ప్రశాంత్ కిశోర్‌కు ఎదురుదెబ్బ..
## బీజేపీలోకి నలుగురు కీలక నేతలు

బంకిపూర్ ఉపఎన్నిక వేళ ప్రశాంత్ కిశోర్‌కు ఎదురుదెబ్బ



పీకే పార్టీ జన సురాజ్‌ను వీడి బీజేపీలో చేరిన నలుగురు నేతలు

పీకే స్వయంగా బంకిపూర్ నుంచి బరిలో ఉన్న సమయంలో ఈ పరిణామం

### హర్మూజ్ జలసంధికి ప్రత్యామ్నాయం..
## యూఏఈ వ్యూహాత్మక అడుగు



ఢిల్లీ,: పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో, వ్యూహాత్మక ప్రాధాన్యత కలిగిన హర్మూజ్ జలసంధికి ప్రత్యామ్నాయ మార్గాన్ని అభివృద్ధి చేయడంపై యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా, దుబాయ్‌కి చెందిన ప్రముఖ పోర్ట్ ఆపరేటర్ 'డీపీ వరల్డ్', దేశ తూర్పు తీరంలోని ఫుజైరాలో కొత్త మల్టీపర్పస్ పోర్టు, కంటైనర్ టెర్మినల్ నిర్మాణ పనులను వేగవంతం చేసింది. ఈ ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే,

## స్వల్ప లాభాల్లో స్థిరపడ్డ దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు



ఢిల్లీ,: దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం ఒడుదొడుకుల మధ్య స్వల్ప లాభాలతో ముగిశాయి. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సేవల రంగ షేర్లలో కొనుగోళ్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. మెటల్, ఐటీ, రియాల్టీ రంగాల షేర్లలో నష్టాలు కనిపించాయి. బీఎస్‌ఈ సెన్సెక్స్ 130.49 పాయింట్లు పెరిగి 77,185.43 వద్ద ముగిసింది. ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ 26.45 పాయింట్లు లాభపడి 24,074.85 వద్ద స్థిరపడింది. నిఫ్టీ-50 సూచీలో అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎటర్నల్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, శ్రీరామ్ ఫైనాన్స్, ఐషర్ మోటార్స్ లాభాల్లో ముగిశాయి.



### పోక్సో నిందితుడికి అతడి వల్లే బెయిల్.. ఇదేనా మహిళల రక్షణ?: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

హైదరాబాద్, : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో మహిళల భద్రత పూర్తిగా గాలికి కొట్టుకుపోయిందని, ఆడబిడ్డలను కాపాడుకునే నాథుడే కరవయ్యాడని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో రంగారెడ్డి జిల్లా షాబాద్ దారుణ ఉదంతంపై ఆయన మాట్లాడారు. ఈ కేసులో ప్రభుత్వం, పోలీసులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వ్యవహరించిన తీరు సరిగా లేదని ఆరోపించారు. మే 16వ తేదీనే బాధిత బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసిందని...

## రేవంత్ పాలనలో హైదరాబాద్ ఐటీ రంగం దిగజారుతోంది.. కాగ్నిజెంట్ విశాఖకు వెళుతోంది

రేవంత్ ఐటీ పరిశ్రమను చంపేసే పని చేస్తున్నారన్న శ్రవణ్

7 వేల ఉద్యోగాలు తగ్గాయని భట్టి అసెంబ్లీలోనే చెప్పరని వ్యాఖ్య

ఇప్పటికే లక్షా 20 వేల ఉద్యోగాలు పోయాయన్న శ్రవణ్



హైదరాబాద్ : హైదరాబాద్ అనగానే ఒకప్పుడు చార్మినార్ గుర్తొచ్చేదని... ఇప్పుడు ఐటీ, ఫార్మా పరిశ్రమలకు హైదరాబాద్ పేరుగాంచిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ, వేగంగా పురోగమిస్తున్న నగరాలలో హైదరాబాద్ ఒకటిగా ఉన్న పరిస్థితి నుంచి రేవంత్ పాలనలో దిగజారే దాకా వెళుతోందన్నారు.

# అది రాష్ట్ర ద్రోహం, దేశ ద్రోహంతో సమానం

- మూడేళ్లలో 36 సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటన
- రూ. 35 వేల కోట్ల బడ్జెట్‌తో పనులు చేపడతామని వెల్లడి
- రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టును మార్చి 2027 నాటికి పూర్తి చేస్తామని స్పష్టం
- గత ఐదేళ్లలో ప్రాజెక్టుల నిర్వహణ పూర్తిగా విఫలమైందని విమర్శలు
- కేఎల్ రావు జయంతి, పట్టిసీమ జలహారతి కార్యక్రమంలో కీలక హామీలు



అమరావతి,: ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం సమీపంలో కృష్ణా-గోదావరి పవిత్ర సంగమం వేదికగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గత ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును పూర్తిగా నిర్వీర్యం చేయడం రాష్ట్ర ద్రోహం, దేశ ద్రోహంతో సమానమని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. డాక్టర్ కేఎల్ రావు 124వ జయంతి వేళ, పట్టిసీమ నుంచి కృష్ణా డెల్టాకు నీటిని విడుదల చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన 'జలహారతి' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. గత ఐదేళ్ల పాలనలో సాగునీటి రంగంపై నిర్లక్ష్యం చూపారంటూ గణాంకాలతో సహా ఎండగట్టారు. ఒక వ్యక్తి ప్రాధాన్యతల కోసం రాష్ట్ర ప్రజల భవిష్యత్తును, రైతాంగ ప్రయోజనాలను ఫణంగా పెట్టారని తీవ్రంగా ఆరోపించారు.

విమర్శలనే కాదు.. వారి మోసాన్ని మ్యూజియంలో పెడతా

గత ప్రభుత్వ వైఫల్యాలను ఏకరువు పెట్టిన చంద్రబాబు, వారి పాలనలో జరిగిన మోసపూరిత చర్యలను తీవ్రంగా ఖండించారు. "వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తికాకుండానే,

## అమల్లోకి భారత్-యూకే ట్రేడ్ డీల్.. ఏవి చౌకగా దొరుకుతాయి.. ఏ రంగాలకు అధిక లాభమంటే..!



ఢిల్లీ,: భారత్, యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) మధ్య ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం (సీఈటీఏ) ఇవాళ్టి నుంచి అమల్లోకి వచ్చింది. ఈ చారిత్రక ఒప్పందంతో ప్రపంచంలోని అతిపెద్ద వినియోగదారుల మార్కెట్లలో ఒకటైన యూకేలో భారత ఎగుమతిదారులకు అపారమైన అవకాశాలు లభించనున్నాయి. అదే సమయంలో పలు ప్రీమియం బ్రిటిష్ ఉత్పత్తులు భారత కొనుగోలుదారులకు తక్కువ ధరలకే అందుబాటులోకి రానున్నాయి. ఈ ఒప్పందం ఇరు దేశాల మధ్య పెట్టుబడి సంబంధాలను బలోపేతం చేయడంతో పాటు ఉద్యోగ కల్పనను ప్రోత్సహించి, భారత తయారీ, సేవా రంగాలకు కొత్త ఊపునిస్తుందని వాణిజ్య నిపుణులు విశ్లేషిస్తున్నారు.

భారత ఎగుమతిదారులకే అతిపెద్ద ప్రయోజనం

ఈ ఒప్పందంలో సింహభాగం ప్రయోజనం భారత ఎగుమతిదారులకే దక్కనుంది. యూకేకు భారత్ చేసే ఎగుమతుల్లో దాదాపు 99 శాతం వస్తువులపై ఇకపై సుంకాలు ఉండవు. అంటే.. ఇప్పటివరకు బ్రిటన్‌లో దిగుమతి సుంకాలతో సతమతమైన వేలాది భారత ఉత్పత్తులు ఇకపై సుంకాలు లేని ప్రవేశంతో యూరోప్, చైనా వంటి దేశాల ఉత్పత్తులకు గట్టి పోటీ ఇవ్వనున్నాయి.




### 50 నామినేటెడ్ పదవులు ఈ నెలలోనే భర్తీ - టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లేఖ



అమరావతి,: తెలంగాణ రాష్ట్రం షాబాద్‌లో చోటుచేసుకున్న ఘోర సామూహిక హత్యల ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన బుధవారం ఒక లేఖ రాశారు. పోక్సో చట్టాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయాలని, బాధితులకు పూర్తిస్థాయి భద్రత కల్పించేలా కఠిన చర్యలు చేపట్టాలని ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు. షాబాద్‌లో జరిగిన ఈ దారుణ ఉదంతాన్ని పవన్ కల్యాణ్ తన లేఖలో ప్రధానంగా ప్రస్తావించారు. పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న రాజ్‌కుమార్, 16 ఏళ్ల బాధితురాలితో పాటు ఆమె తల్లి, నానమ్మను పొట్టనబెట్టుకున్నాడు. ఆ తర్వాత తనతో గొడవపడుతుందని భార్య, ఇద్దరు పిల్లలను చంపేసి, ఆపై తాను కూడా ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

## 'అభయ' కార్యక్రమాన్ని ప్రారంభించిన అనిత



- ★ మహిళల భద్రత కోసం అనకాపల్లి పోలీసులు మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్న అనిత
- ★ చట్టాలపై అందరికీ అవగాహన ఉండాలని సూచన
- ★ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పిల్లలకు హితవు

# ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి అమెజాన్ డేటా సెంటర్ మైలురాయి

- ఫ్యూచర్ సిటీలో అమెజాన్ డేటా సెంటర్‌కు రేవంత్ శంకుస్థాపన
- 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్న సీఎం
- ఫ్యూచర్ సిటీలో ఫార్చ్యూన్-500 కంపెనీలకు ఆహ్వానం
- మెట్రో విస్తరణ, ఈవీ బస్సులు, మూసీ ప్రక్షాళనకు ప్రాధాన్యం
- భూములు ఇచ్చిన రైతులకు పరిహారం అందించాలని ఆదేశం



హైదరాబాద్, : 2034 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకునే దిశగా తెలంగాణ ప్రయాణం ప్రారంభమైందని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు ప్రకటించారు. ప్రపంచంలోనే ఒక అద్భుతమైన నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మించాలన్న సంకల్పానికి అమెజాన్ నెలకొల్పుతున్న డేటా సెంటర్ తొలి మెట్టుగా నిలుస్తుందని అభివర్ణించారు. అమెజాన్ వెబ్ సర్వీసెస్ ఆధ్వర్యంలో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్మించనున్న డేటా సెంటర్‌కు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారితో పాటు ఇతర ప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి గారు శంకుస్థాపన చేశారు. దేశంలోనే ఒక అభివృద్ధి చెందిన మోడల్ రాష్ట్రంగా తెలంగాణను నిలబెట్టడంలో అమెజాన్ భాగస్వామిగా నిలిచి 2034 నాటికి లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి గారు కోరారు. డేటా సెంటర్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, "ఏ దిశగా అయితే భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలని సంకల్పించామో, అమెజాన్ నిర్మిస్తున్న దేశంలోనే అతిపెద్ద డేటా సెంటర్ ఈ ప్రాంతంలో రాబోయే పరిశ్రమలకు ప్రోత్సాహకరంగా నిలుస్తుందని అన్నారు. "భారత్ ఫ్యూచర్ సిటీలో ప్రపంచంలోనే ఫార్చ్యూన్ 500 కంపెనీల పెట్టుబడులను ఆహ్వానించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని చెప్పారు. ఆ ప్రయత్నంలో భాగంగానే 108 దేశాలకు చెందిన ప్రతినిధులు,

## చంద్రబాబు సిండికేట్లను కూకటివేళ్లతో పెకలిస్తాం: వైఎస్ జగన్



- కూటమి పాలనలో రైతాంగం తీవ్ర అవస్థలు పడుతోంది
- భీమవరంలో అక్వా రైతులతో ముఖాముఖి కార్యక్రమం
- అక్వా రంగం సమస్యల సుడిగుండంలో కూరుకుపోయింది.
- చంద్రబాబు అధికారంలోకి వస్తే సిండికేట్‌లకు పండగే పండగ.
- చంద్రబాబు సిండికేట్ రాష్ట్రాన్ని నడిపిస్తోంది
- సిండికేట్ చేతుల్లో రైతులు నలిగిపోతున్నారు అని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు

పశ్చిమ గోదావరి: కూటమి పాలనలో రైతాంగం తీవ్ర అవస్థలు పడుతోందని.. ఒక్క పంటకు గిట్టుబాటు ధర లేదని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం భీమవరంలో అక్వా రైతులతో ముఖాముఖి కార్యక్రమం సందర్భంగా ఆయన చంద్రబాబు ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. అక్వా రంగం సమస్యల సుడిగుండంలో కూరుకుపోయింది. అ?క్వా రైతులు దీనావస్థలో ఉన్నారు. ధరల పెరుగుదల హేతుబద్ధంగా ఉండాలి. ఇష్టానుసారం ఫీడ్ ధరలు పెంచుకుంటూ పోతున్నారు. దున్నపోతు మీద వర్షం పడినట్లుగా ఉంది చంద్రబాబు ప్రభుత్వం తీరు అని జగన్ మండిపడ్డారు.

## దొరసానిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి లోకేశ్



అమరావతి,: రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తనదైన శైలిలో క్షేత్రస్థాయి పర్యటనలు కొనసాగిస్తున్నారు. కడప జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం మధ్యాహ్నం ప్రొద్దుటూరు మండలం దొరసానిపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు, విద్యార్థుల అభ్యసన ఫలితాలు, బోధన తీరును స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో మంత్రి లోకేశ్ ప్రత్యేకంగా సంభాషించారు. ప్రభుత్వం అందించిన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ల నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యతో పాటు అంతర్జాతీయ వ్యవహారాలపై అవగాహన పెంచుకోవాలని సూచిస్తూ, "ఇరాన్-అమెరికా యుద్ధాన్ని

## ఉపఎన్నిక ముందు ప్రశాంత్ కిశోర్‌కు ఎదురుదెబ్బ..
# బీజేపీలోకి నలుగురు కీలక నేతలు

ఢిల్లీ,: బంకిపుర్ అసెంబ్లీ ఉపఎన్నికకు కొద్ది వారాల ముందు, రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ (పీకే) స్థాపించిన జన సురాజ్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన నలుగురు కీలక నేతలు బుధవారం బీజేపీలో చేరారు. బీజేపీ అభ్యర్థిపై పీకే స్వయంగా పోటీ చేస్తున్న తరుణంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది. బీజేపీలో చేరిన వారిలో గత అసెంబ్లీ ఎన్నికల్లో జన సురాజ్ తరఫున పోటీ చేసిన ప్రముఖ గణిత శాస్త్రవేత్త కేసీ సిన్హా, రితేష్ రంజన్, గోపాల్ సింగ్‌లతో పాటు జన సురాజ్ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బ్రజ్ కిశోర్ సిన్హా కూడా ఉన్నారు. ఈ చేరికలపై బీహార్ బీజేపీ అధ్యక్షుడు సంజయ్ సరయోగి హర్షం వ్యక్తం చేశారు. "ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం, విధానాలకు ఆకర్షితులై దేశవ్యాప్తంగా విపక్ష నేతలు బీజేపీలో చేరుతున్నారు. ఈ చేరికలు రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేస్తాయి" అని ఆయన పేర్కొన్నారు. పార్టీ మారిన నేతలు తమ నిర్ణయానికి గల కారణాలను వివరించారు. జాతీయ అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే ఉద్దేశంతోనే బీజేపీలో చేరినట్లు కేసీ సిన్హా పేర్కొనగా, ఇది తనకు సొంత ఇంటికి తిరిగి వచ్చినట్లుగా ఉందని రితేష్ రంజన్ వ్యాఖ్యానించారు. జన సురాజ్ పార్టీకి సరైన దార్శనికత, నాయకత్వం లేవని గోపాల్ సింగ్ విమర్శించారు. బీజేపీ నేత నితిన్ నబిన్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నియమితులు కావడంతో తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. దీంతో బంకిపుర్ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ నియోజకవర్గానికి జూలై 30న పోలింగ్ జరగనుండగా, ఆగస్టు 3న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ ఉప ఎన్నిక ద్వారానే ప్రశాంత్ కిశోర్ తొలిసారిగా ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి దిగుతుండటం గమనార్హం.

## హర్మూజ్ జలసంధికి ప్రత్యామ్నాయం..
# యూఏఈ వ్యూహాత్మక అడుగు

ఈ ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే, నౌకలు ప్రమాదకరమైన హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణించాల్సిన అవసరం లేకుండానే నేరుగా యూఏఈకి సరుకు రవాణా చేసే వెసులుబాటు కలుగుతుంది. ఇరాన్, ఒమన్ దేశాల మధ్య ఉన్న ఇరుకైన హర్మూజ్ జలసంధి ద్వారా ప్రపంచ చమురు అవసరాల్లో ఐదో వంతు రవాణా జరుగుతుంది. అయితే, గత కొన్ని నెలలుగా అమెరికా-ఇరాన్ మధ్య నెలకొన్న ఘర్షణలు, వాణిజ్య నౌకలపై జరుగుతున్న దాడుల కారణంగా ఈ మార్గంలో సరుకు రవాణాకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. దీని ప్రభావంతో, ప్రాంతీయ వాణిజ్యానికి కేంద్ర బిందువైన దుబాయ్‌లోని జెబెల్ అలీ పోర్టులో నౌకల రాకపోకలు కొన్ని సందర్భాల్లో 90 నుంచి 95 శాతం వరకు తగ్గినట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఈ సంక్షోభ పరిస్థితులను అధిగమించేందుకు యూఏఈ పకడ్బందీ వ్యూహాన్ని అమలు చేస్తోంది. ఫుజైరాలోని ఈ నూతన పోర్టు నేరుగా గల్ఫ్ ఆఫ్ ఒమన్‌తో అనుసంధానమై ఉంటుంది. ఇక్కడికి చేరిన సరుకును సుమారు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న దుబాయ్, అబుదాబి వంటి ప్రధాన నగరాలకు రోడ్డు మార్గం ద్వారా సులభంగా తరలించవచ్చు. ఈ భారీ ప్రాజెక్టు కోసం వందల మిలియన్ డాలర్ల పెట్టుబడి అవసరమని, సుమారు 18 నెలల్లో ఇది పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. లాజిస్టిక్స్ సామర్థ్యాన్ని పెంపొందించుకునే ఈ ప్రణాళికలో భాగంగా, షార్జాకు చెందిన 'గల్ఫ్‌టైనర్' సంస్థ సైతం సమీపంలోని ఖోర్ ఫక్కన్ పోర్టు విస్తరణ కోసం సుమారు 2 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడి పెడుతోంది. భౌగోళిక రాజకీయ అనిశ్చితి నుంచి తమ ఆర్థిక వ్యవస్థను, సరఫరా వ్యవస్థను సురక్షితంగా కాపాడుకోవాలనే యూఏఈ దీర్ఘకాలిక లక్ష్యానికి ఈ పరిణామాలు అద్దం పడుతున్నాయి.

# స్వల్ప లాభాల్లో స్థిరపడ్డ దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు

మొదటి పేజి తరువాయి

నిఫ్టీ-50 సూచీలో అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎటర్నల్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, శ్రీరామ్ ఫైనాన్స్, ఐషర్ మోటార్స్ లాభాల్లో ముగిశాయి. హిందాల్కో, పవర్ గ్రిడ్, టాటా స్టీల్, ఎల్అండ్‌టీ, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ నష్టపోయాయి. రంగాల వారీగా చూస్తే నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ సూచీ దాదాపు 1 శాతం పెరిగి అగ్రస్థానంలో నిలిచింది. మరోవైపు నిఫ్టీ మెటల్ సూచీ 1 శాతానికి పైగా పడిపోయి అత్యధిక నష్టాలు నమోదు చేసింది. ఐటీ, రియాల్టీ, ఎఫ్ఎంసీజీ షేర్లు కూడా ఒత్తిడిలో కొనసాగాయి. అయితే ఫార్మా రంగం వరుసగా రెండో రోజు లాభపడగా, ఆయిల్ అండ్ గ్యాస్ సూచీ గత రెండు సెషన్ల నష్టాల నుంచి కోలుకుంది. మార్కెట్ నిపుణుల ప్రకారం 24,000 స్థాయి వద్ద బలమైన కొనుగోళ్లు రావడంతో నిఫ్టీ ఇంట్రాడే కనిష్ఠ స్థాయిల నుంచి కోలుకుంది. ఈ స్థాయి భవిష్యత్‌లో కీలక మద్దతుగా ఉండనుందని, అంతర్జాతీయ పరిణామాలు, కంపెనీల త్రైమాసిక ఫలితాలు, విదేశీ పెట్టుబడుల ప్రవాహం, కమోడిటీ ధరలు మార్కెట్ దిశను ప్రభావితం చేసే అంశాలుగా ఉంటాయని వారు పేర్కొన్నారు.

# పోక్సో నిందితుడికి అతడి వల్లే బెయిల్..
# ఇదేనా మహిళల రక్షణ?: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

మొదటి పేజి తరువాయి

మే 16వ తేదీనే బాధిత బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసిందని... నిందితుడు ఎవరో, ఏం చేశాడో వివరించినా పోలీసులు పట్టించుకోలేదన్నారు. నిందితుడు ముందస్తు బెయిల్ తెచ్చుకునే వరకు కూడా అతన్ని అరెస్ట్ చేయకుండా కాలయాపన చేశారని మండిపడ్డారు. ఎల్‌బీ నగర్ పోక్సో కోర్టు ఇచ్చిన బెయిల్ ఆర్డర్‌ను తాను పరిశీలించానని, అందులో చనిపోయిన బాలిక సోదరుడు బెయిల్‌ను వ్యతిరేకించినట్లు ఉందని ప్రవీణ్ కుమార్ చెప్పారు. కానీ, అసలు ఆ బాలికకు అన్నే లేదని, కేవలం ఒక అక్క మాత్రమే ఉందని పేర్కొంటూ.. లేని అన్న వచ్చి బెయిల్ వద్దని ఎలా చెబుతాడని ప్రశ్నించారు. పోక్సో రూల్స్ 2020 ప్రకారం నిందితుడు బెయిల్‌కు దరఖాస్తు చేసుకుంటే బాధితులకు నోటీసు ఇవ్వాలి. కానీ ఇక్కడ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఉన్న వ్యక్తి కాంగ్రెస్ లీగల్ సెల్ వైస్ ప్రెసిడెంట్ బిక్షపతి గౌడ్ అని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ నాయకుడి వల్లే షాబాద్ పోక్సో నిందితుడు రాజ్ కుమార్‌కు బెయిల్ వచ్చిందని, ఇలాంటి వారికి పీపీ పోస్టులు ఇస్తే మహిళలకు న్యాయం ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. బాధిత కుటుంబాన్ని ఓదార్చడానికి వెళుతున్న తమను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని, ఇదే ఉత్సాహం నిందితులను అరెస్ట్ చేయడంలో ఎందుకు చూపించడం లేదని నిలదీశారు.

# రేవంత్ పాలనలో హైదరాబాద్ ఐటీ రంగం దిగజారుతోంది.. కాగ్నిజెంట్ విశాఖకు వెళుతోంది

మొదటి పేజి తరువాయి

వేగంగా పురోగమిస్తున్న నగరాలలో హైదరాబాద్ ఒకటిగా ఉన్న పరిస్థితి నుంచి రేవంత్ పాలనలో దిగజారే దాకా వెళుతోందన్నారు. 2014లో 50 వేల కోట్ల రూపాయలు ఉన్న ఐటీ ఎగుమతులను 2023లో 2 లక్షల కోట్లు దాటేలా కేటీఆర్ శ్రమించారు. 3 లక్షల ఐటీ ఉద్యోగాల స్థాయి నుంచి కేటీఆర్ 9 లక్షల ఐటీ ఉద్యోగాల స్థాయికి హైదరాబాద్‌ను మార్చారని గుర్తు చేశారు. ఇప్పుడు అందరూ సిగ్గుపడేలా పరిస్థితి మారిందన్నారు. రేవంత్ రెడ్డి 18 గంటలు కష్టపడి ఐటీ పరిశ్రమను చంపేసే పని చేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్‌కు కాగ్నిజెంట్ రానురాం అన్నదని... 15 వేల నుంచి 20 వేల ఉద్యోగాలు కల్పించే కాగ్నిజెంట్ విశాఖకు తరలుతోందని ఆరోపించారు. కాగ్నిజెంట్‌ను రెండు చోట్ల విస్తరించేలా గతంలో రెండు ఎంఓయూలు కుదిరాయి. అయినా కాగ్నిజెంట్ హైదరాబాద్ నుంచి విశాఖకు మారుతోందన్నారు. 7 వేల ఐటీ ఉద్యోగాలు తగ్గాయని భట్టి విక్రమార్క అసెంబ్లీలోనే చెప్పారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ఉద్యోగాలను మింగేస్తున్నారని, కేటీఆర్ సగటున 60 వేల ఉద్యోగాలు పెంచితే రేవంత్ రెడ్డి 6 వేల ఉద్యోగాలు తగ్గిస్తున్నారన్నారు. ఇప్పటికే లక్షా 20 వేల ఉద్యోగాలు కోల్పోయామని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి ఏపీ సీఎంకు చప్రాసీనా అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఐటీ మీద ఆధారపడుతున్న వారి పరిస్థితి ఏమిటని ఆరోపించారు. దావోస్ పోయి రేవంత్ రెడ్డి పెద్దపెద్ద మాటలు చెప్పారని... ఆయన తెచ్చిన పెట్టుబడులపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లేఖ

ఆ తర్వాత తనతో గొడవపడుతుందని భార్య, ఇద్దరు పిల్లలను చంపేసి, ఆపై తాను కూడా ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ దారుణం వ్యవస్థీకృత వైఫల్యానికి నిదర్శనమని పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. పోక్సో కేసుల్లో దర్యాప్తులో నిర్దిష్ట కాలపరిమితిని పాటించాలని, సాక్ష్యాధారాలు తారుమారుకు తావులేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. సదరు కేసులో నిందితుడికి ముందస్తు బెయిల్ లభించడం, అదే సమయంలో బాధితుల కుటుంబానికి తగిన రక్షణ కల్పించడంలో పోలీసులు విఫలమవడంపై పవన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. పోక్సో కేసులకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని సుప్రీంకోర్టు గతంలో పలుమార్లు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.

## 50 నామినేటెడ్ పదవులు ఈ నెలలోనే భర్తీ
### - టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్

రాష్ట్రంలో 50 నామినేటెడ్ పదవులను ఈ నెలలోనే భర్తీ చేస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు. ప్రస్తుతం మంచి పనితీరు కనబరిచిన వారిని రెన్యువల్ చేసే అవకాశం ఉందన్నారు. డీసీసీల పనితీరు బాగోలేకపోతే మార్చే అవకాశం ఉందని వెల్లడించారు. పార్టీ పదవులపై మీనాక్షి నటరాజన్‌తో చర్చించామని తెలిపారు. రెండు రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అవుతామన్నారు. మండల కమిటీలలో డీసీసీల రిపోర్ట్ ఫైనల్ అని స్పష్టం చేశారు. ఎంపీ రేణుకా చౌదరితో కూడా మాట్లాడానని మహేశ్ తెలిపారు. ఖమ్మంలో బీజేపీ, బీఆర్ఎస్ రెండూ కూడా కాంగ్రెస్ వైపు చూస్తున్నట్టుగా రేణుక తనతో చెప్పారని అన్నారు. కానీ ఆ వ్యాఖ్యలపై దుష్ప్రచారం చేశారు అని తెలిపారు. కూనంనేనితో తమకెలాంటి విభేదాలూ లేవన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకోవాలని చెప్పారు. ప్రతి చిన్న విషయానికీ గాంధీభవన్ కు రావటం మానుకోవాలని క్యాడర్‌కు సూచించారు.

# ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి అమెజాన్ డేటా సెంటర్ మైలురాయి

మొదటి పేజి తరువాయి



ఆ ప్రయత్నంలో భాగంగానే 108 దేశాలకు చెందిన ప్రతినిధులు, 3 వేలకు పైగా కార్పొరేట్ దిగ్గజాలను ఆహ్వానించి తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను ఇక్కడ నిర్వహించాం. 2034 నాటికి 1 ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తెలంగాణ ఎదగాలన్నది మా కల. మా లక్ష్యం. దేశంలో 2.5 శాతం జనాభా ఉన్న తెలంగాణ ప్రస్తుతం దేశ జీడీపీకి 5 శాతం మేరకు తోడ్పాటును అందిస్తోందని, 2047 నాటికి 10 శాతం మేరకు అందించాలన్నది మా లక్ష్యం. లక్ష్యం నెరవేరాలంటే అందుకు పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ఉద్యోగావకాశాల కల్పన అవసరం. ఆ దిశగా లక్ష్యాలను నిర్దేశించుకుని తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించాం. ఈ విజన్ రూపకల్పనలో ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌తో పాటు జాతీయ, అంతర్జాతీయ నిపుణుల సహకారం తీసుకున్నాం" అని ముఖ్యమంత్రి గారు వివరించారు. "పెట్టుబడిదారుల్లో విశ్వాసం కల్పించడానికి సింగిల్ విండో పద్ధతిలో అన్ని అనుమతులు మంజూరు చేస్తున్నాం. 2025 డిసెంబర్‌లో రూపొందించిన పాలసీ మేరకు ఇప్పుడు అమెజాన్‌కు భూమి కేటాయించి ప్రభుత్వం చెప్పింది చేస్తుంది. 2034 లక్ష్యాలను చేరుకునే దిశగా ప్రయాణం మొదలైంది. వచ్చే 14 ఏండ్లలో 7 బిలియన్ డాలర్లను అమెజాన్ పెట్టుబడులు పెడుతోంది. ప్రభుత్వ సంకల్పం నెరవేరే దిశగా 1 లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టాలి. అందుకు ప్రభుత్వ యంత్రాంగం అన్ని విధాలుగా అమెజాన్‌కు సహకరిస్తుంది. ఏది కావాలన్నా సమకూర్చుతాం. పెట్టుబడులపై ప్రతి నెలా సమీక్షిస్తాను" అని హామీ ఇచ్చారు. "ఒక లక్ష్యం నిర్దేశించుకున్న తర్వాత పాలసీలో పెరాలసిస్ రాకూడదు. అందుకే పెట్టుబడుల కోసం స్పష్టమైన పాలసీలు తెచ్చాం. టూరిజం, మెడికల్, స్పోర్ట్స్ పాలసీలు తెచ్చాం. అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని నడిపించాలన్న ఆలోచనతోనే ఈ పాలసీలు తెచ్చాం. మా లక్ష్యాలను చేరుకోవడానికి అధికారులు, యంత్రాంగం కార్యోన్ముఖులై పనిచేస్తున్నారు. అమెజాన్ డేటా సెంటర్ తొలి మెట్టుగా పనిచేస్తుంది" అని చెప్పారు. "తెలంగాణ విజన్ మేరకు రాష్ట్రాన్ని మూడు భాగాలుగా విభజించి ఆ దిశగా కార్యక్రమాలు చేపట్టాం. ఓఆర్ఆర్ లోపలి భాగం హైదరాబాద్ మహానగరంలో 1.34 కోట్ల జనాభా జీవన స్థితిగతులను మెరుగుపరచడానికి, కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దడానికి నగరంలోని కాలుష్య కారక పరిశ్రమలను బయటి ప్రాంతానికి తరలిస్తున్నాం. మూసీ నది ప్రక్షాళన చేపట్టాం. కాలుష్యాన్ని తగ్గించడానికి డీజిల్ ఇంధనంతో నడిచే 3 వేల ఆర్టీసీ బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలను సమకూర్చుతున్నాం. నగరంలో డీజిల్‌తో నడుస్తున్న 2 లక్షల ఆటోలను రెట్రోఫిట్టింగ్ ద్వారా మార్చడమే కాకుండా ఈవీలను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ప్రభుత్వానికి ఏటా రూ. 1500 కోట్లు ఆదాయం కోల్పోతున్నప్పటికీ ఈవీలకు జీరో టాక్స్ అమలు చేస్తున్నాం. కాలుష్యం, వరదల వంటి ఢిల్లీ, ముంబయ్, బెంగళూరు, చెన్నై లాంటి మహానగరాల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్‌కు అలాంటి దుస్థితి రాకూడదని ప్రణాళికలు సిద్ధం చేశాం. కోర్ అర్బన్ ప్రాంతాన్ని సర్వీస్ సెక్టర్‌గా, ఓఆర్ఆర్ అవతలి ప్రాంతం నుంచి రీజినల్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతం పెరి అర్బన్ ఏరియాలో మాన్యుఫాక్చరింగ్ జోన్‌గా నిర్దేశించాం.." అని తెలిపారు. "ఈ ప్రాంతంలో అవసరాలకు తగినట్టుగా విద్యుత్, నీరు, భూమి, సాంకేతిక నైపుణ్యం కలిగిన యువతను సిద్ధం చేస్తే చైనాతో పోటీ పడటానికి వీలుగా మారుతుంది. రీజినల్ రింగ్ రోడ్డు బయటి ప్రాంతం రూరల్ అగ్రికల్చర్ ఎకానమీని వృద్ధి చేయాలని సంకల్పించాం. ఇది మా విజన్. మా కమిట్‌మెంట్. మా డ్రీమ్. మా విజన్ సాధనలో రైతుల త్యాగం ఎప్పటికీ గుర్తుపెట్టుకుంటుంది. అభివృద్ధి కోసం భూములు ఇస్తున్న రైతులకు మరింత నష్టపరిహారాన్ని పెంచి గౌరవించాలి. వారికి మరింత భరోసా, వారిలో విశ్వాసం కల్పించాల్సి ఉంది" అని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు గారు వాకిటి శ్రీహరి గారు, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి గారు, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు గారు, సలహాదారు రామకృష్ణా రావు గారు, అమెజాన్ ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అమల్లోకి భారత్-యూకే ట్రేడ్ డీల్.. ఏవి చౌకగా దొరుకుతాయి.. ఏ రంగాలకు అధిక లాభమంటే..!

మొదటి పేజి తరువాయి

ఇప్పటివరకు బ్రిటన్‌లో దిగుమతి సుంకాలతో సతమతమైన వేలాది భారత ఉత్పత్తులు ఇకపై సుంకాలు లేని ప్రవేశంతో యూరోప్, చైనా వంటి దేశాల ఉత్పత్తులకు గట్టి పోటీ ఇవ్వనున్నాయి. ముఖ్యంగా లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్న కార్మిక-ఆధారిత రంగాలకు ఈ ఒప్పందం ఒక వరంలా మారనుంది. వస్త్రాలు, దుస్తులు, తోలు, పాదరక్షలు, రత్నాలు, ఆభరణాలు, సముద్ర ఉత్పత్తులు, ఇంజనీరింగ్ వస్తువులు, ఆటో విడిభాగాలు, ప్రాసెస్డ్ ఫుడ్, రసాయనాలు, ఫార్మాస్యూటికల్స్, వ్యవసాయ ఉత్పత్తుల రంగాలకు భారీ ప్రోత్సాహం లభిస్తుంది. సుంకాల తొలగింపుతో లాభాల మార్జిన్లు పెరిగి, ఉత్పత్తి పెరిగి, తయారీ కేంద్రాల్లో కొత్త ఉద్యోగాలు వస్తాయని పరిశ్రమ వర్గాలు ఆశిస్తున్నాయి. ఈ ఒప్పందంపై వయనా ప్రెసిడెంట్ కౌశల్ సంపత్ ఎన్డీటీవీతో మాట్లాడుతూ.. "భారత్-యూకే ఒప్పందం భారత ప్రపంచ వాణిజ్య ప్రయాణంలో ఒక కీలక మైలురాయి. ఇప్పటికే యూకే భారత ఐదో అతిపెద్ద ఎగుమతి గమ్యస్థానంగా ఉన్నప్పటికీ, మన దిగుమతుల్లో దాని వాటా కేవలం 1 శాతమే. ఇది సమతుల్య వాణిజ్యానికి ఇంకా చాలా అవకాశాలు ఉన్నాయని సూచిస్తోంది. ఈ ఒప్పందం ముఖ్యంగా ఎంఎస్ఎంఈలకు కొత్త అవకాశాలను అందిస్తుంది" అని వివరించారు.

### సేవా రంగానికి నూతన ఉత్తేజం

ఈ ఒప్పందం కేవలం వస్తువులకే పరిమితం కాలేదు. భారత ఐటీ కంపెనీలు, కన్సల్టింగ్ సంస్థలు, ఇంజనీర్లు, ఆర్కిటెక్ట్‌లు, అకౌంటెంట్లు, ఆరోగ్య సంరక్షణ నిపుణులు, విద్యా సేవా ప్రదాతలకు యూకే మార్కెట్‌లోకి ప్రవేశం సులభతరం కానుంది. ఈ ఒప్పందంలో 137 సేవా ఉప-రంగాలు ఉన్నాయి. అంతేకాకుండా, 'డబుల్ కంట్రిబ్యూషన్ కన్వెన్షన్ (ఐజఐ)' అనే నిబంధన భారత నిపుణులకు ఎంతో మేలు చేయనుంది. దీని ప్రకారం, యూకేలో తాత్కాలికంగా పనిచేసే భారత ఉద్యోగులు ఐదేళ్ల వరకు రెండు దేశాల్లోనూ సామాజిక భద్రతా చందాలు చెల్లించాల్సిన అవసరం లేదు.

### భారత్‌లో చౌకగా లభించనున్న వస్తువులు ఇవే

వినియోగదారులకు ధరల తగ్గింపు వెంటనే కనిపించకపోయినా, దశలవారీగా సుంకాలు తగ్గడం వల్ల పలు బ్రిటిష్ ఉత్పత్తులు చౌకగా మారనున్నాయి. వాటిలో ముఖ్యమైనవి:

- స్కాచ్ విస్కీ
- జిన్ ప్రీమియం బ్రిటిష్ కార్లు
- లగ్జరీ మోటార్‌సైకిళ్లు
- కాస్మోటిక్స్ చాక్లెట్లు, బిస్కెట్లు
- వైద్య పరికరాలు
- కొన్ని ఆహార ఉత్పత్తులు

ముఖ్యంగా లగ్జరీ కార్లపై ప్రస్తుతం 110 శాతం వరకు ఉన్న దిగుమతి సుంకాలు, రాబోయే సంవత్సరాల్లో కోటా విధానం కింద గణనీయంగా తగ్గుతాయి. అయితే, ఈ తగ్గింపులు దశలవారీగా ఉంటాయని గమనించాలి.

### దిగుమతుల ఆవల అసలు ప్రాధాన్యత

చౌకగా లభించే లగ్జరీ వస్తువులు వార్తల్లో నిలిచినప్పటికీ, ఈ ఒప్పందం యొక్క నిజమైన ప్రాముఖ్యత ఎగుమతులలోనే ఉందని ఆర్థికవేత్తలు నమ్ముతున్నారు. ప్రపంచంలోని ఆరో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన యూకే మార్కెట్‌లోకి సులభమైన ప్రవేశం, ప్రపంచ వాణిజ్యంలో భౌగోళిక రాజకీయ అనిశ్చితి నెలకొన్న తరుణంలో భారత తయారీదారులకు తమ ఎగుమతులను విస్తరించుకోవడానికి గొప్ప అవకాశం కల్పిస్తుంది. ఈ ఒప్పందం ద్వారా తయారీ, ఆర్థిక సేవలు, పునరుత్పాదక ఇంధనం, విద్య, టెక్నాలజీ రంగాలలో బ్రిటిష్ పెట్టుబడులు భారత్‌కు మరింతగా వస్తాయని అంచనా. అసోచామ్ అంచనా ప్రకారం ఈ ఒప్పందంతో 2030 నాటికి ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం దాదాపు రెట్టింపు అయి 120 బిలియన్ డాలర్లకు చేరుకునే అవకాశం ఉంది. ప్రధాని నరేంద్ర మోదీ ఈ ఒప్పందాన్ని ఒక "చారిత్రక మైలురాయి"గా అభివర్ణించారు. ఇది రైతులు, కార్మికులు, ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లు, ఆవిష్కర్తలకు అవకాశాలు సృష్టించి, 'వికసిత్ భారత్ 2047' లక్ష్య సాధనకు దోహదపడుతుందని ఆయన అన్నారు. అంతిమంగా ఈ ఒప్పందం భారత ఆర్థిక వ్యవస్థను అధునాతన ప్రపంచ మార్కెట్లతో మరింత లోతుగా అనుసంధానించడంలో ఒక వ్యూహాత్మక ముందడుగుగా నిలుస్తుంది.

# అది రాష్ట్ర ద్రోహం, దేశ ద్రోహంతో సమానం

మొదటి పేజి తరువాయి



"వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తికాకుండానే, సొరంగంలో యంత్రం ఇరుక్కుపోయిన విషయాన్ని దాచిపెట్టి, ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తున్నట్లు బోర్డు పెట్టి నాటకాలాడారు. ప్రజలను ఇంత దారుణంగా మోసం చేస్తారా? వారి మోసానికి ప్రతీక అయిన ఆ ప్రారంభోత్సవ బోర్డును మ్యూజియంలో పెట్టి, ప్రజలకు శాశ్వతంగా గుర్తుండేలా చేస్తాను" అని సంచలన వ్యాఖ్యలు చేశారు. 2019-24 మధ్య కాలంలో ప్రాజెక్టుల గేట్లకు కనీసం గ్రీజు కూడా పూయని దుస్థితి ఉండేదని, పులిచింతల, గుండ్లకమ్మ గేట్లు కొట్టుకుపోయినా పట్టించుకోలేదని విమర్శించారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు చేసేందుకు ఎవరూ ముందుకు రాని దారుణమైన పరిస్థితిని సృష్టించారని మండిపడ్డారు. తాము ఎంతో కష్టపడి పూర్తి చేసిన పట్టిసీమ ప్రాజెక్టును 'పట్టిసీమ', 'దండగ' అని ఆనాడు ప్రతిపక్షంలో ఉండి విమర్శించిన వారే, అధికారంలోకి వచ్చాక దాని విలువను గుర్తించలేకపోయారని అన్నారు. "నేను ఆ రోజు వారి విమర్శలకు భయపడి ఉంటే, ఈ పదేళ్లలో కృష్ణా డెల్టా పరిస్థితి ఏమై ఉండేదో ఒక్కసారి ఆలోచించండి. పట్టిసీమ ద్వారా గడిచిన పదేళ్లలో 450 టీఎంసీల గోదావరి జలాలను కృష్ణాకు తరలించి 13 లక్షల ఎకరాలను స్థిరీకరించాం" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

### 36 ప్రాజెక్టులు, 3 సంవత్సరాలు

విమర్శలకే పరిమితం కాకుండా, రాష్ట్రాన్ని జల సమృద్ధంగా మార్చేందుకు తమ ప్రభుత్వ బృహత్ ప్రణాళికను చంద్రబాబు ఆవిష్కరించారు. రాబోయే మూడేళ్లలో రాష్ట్రంలోని 36 కీలక సాగునీటి ప్రాజెక్టులను రూ.35 వేల కోట్ల వ్యయంతో పూర్తి చేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా పలు ప్రాజెక్టుల పూర్తికి స్పష్టమైన గడువులను నిర్దేశించారు. "రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును 2027 మార్చి నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. ఇప్పటికే 37 సార్లు భౌతికంగా, 37 సార్లు వర్చువల్‌గా సమీక్షలు నిర్వహించాను. పునరావాసంపై ప్రత్యేక దృష్టి సారించి నిర్వాసితులకు న్యాయం చేస్తాం" అని హామీ ఇచ్చారు. తాను 1996లో శంకుస్థాపన చేసిన వెలిగొండ ప్రాజెక్టు తొలిదశను ఈ ఏడాది సెప్టెంబర్ 1న ప్రారంభిస్తామని తెలిపారు. వీటితో పాటు వంశధార-నాగావళి-గోదావరి-కృష్ణా-పెన్నా నదుల అనుసంధానం తన చిరకాల స్వప్నమని, దానిని సాకారం చేసే దిశగా అడుగులు వేస్తామని పునరుద్ఘాటించారు. గుంటూరు ఛానల్ ఆధునికీకరణ, చింతలపూడి ఎత్తిపోతల, వరికపూడిశెల వంటి అనేక ప్రాజెక్టుల పూర్తికి నిర్దిష్ట తేదీలను ప్రకటించి, ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని చాటుకున్నారు.

### మహనీయుల స్ఫూర్తితో ముందుకు

ఈ సందర్భంగా డాక్టర్ కేఎల్ రావు, సర్ ఆర్థర్ కాటన్, శివరామకృష్ణయ్య, నందమూరి తారక రామారావు వంటి మహనీయులు సాగునీటి రంగానికి చేసిన సేవలను చంద్రబాబు స్మరించుకున్నారు. వారి దూరదృష్టి వల్లే ఈరోజు రాష్ట్రం అన్నపూర్ణగా నిలిచిందన్నారు. మంచి పనులు చేసిన వారిని ప్రజలు ఎప్పటికీ గుర్తుపెట్టుకుంటారని, చెడును ఖండించాల్సిన బాధ్యత కూడా ప్రజలపై ఉందని హితవు పలికారు. తాము అధికారంలోకి వచ్చాక ధవళేశ్వరం, తుంగభద్ర బ్యారేజీల గేట్లను యుద్ధప్రాతిపదికన మార్పించామని, నిర్వహణ లోపాలను సరిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేఎల్ రావు కుమారుడు విజయరావు కోరిన వైకుంఠపురం బ్యారేజీ నిర్మాణాన్ని కూడా తప్పకుండా చేపడతామని హామీ ఇచ్చారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో నీటిని పొదుపుగా వాడుకోవాలని, జల సంరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సీఎం పిలుపునిచ్చారు.

# చంద్రబాబు సిండికేట్లను కూకటివేళ్లతో పెకలిస్తాం: వైఎస్ జగన్

మొదటి పేజి తరువాయి



దున్నపోతు మీద వర్షం పడినట్లుగా ఉంది చంద్రబాబు ప్రభుత్వం తీరు అని జగన్ మండిపడ్డారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే సిండికేట్‌లకు పండగే పండగ.. రైతన్నలకు కన్నీరే. ఇప్పుడు అదే జరుగుతోంది. రాష్ట్రంలో చంద్రబాబు సానుభూతిపరులే సిండికేట్‌గా ఏర్పడ్డారు. ఫీడ్, సీడ్ రేట్లు చంద్రబాబు మనుషులే ఫైనల్ చేస్తారు. చంద్రబాబు సిండికేట్ రాష్ట్రాన్ని నడిపిస్తోంది. ఆ సిండికేట్ చేతుల్లో రైతులు నలిగిపోతున్నారు అని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. అక్వా రంగంలో ఐదు లక్షల మందికి ఉపాధి కల్పిస్తోంది. అందుకే మా ప్రభుత్వంలో రెగ్యులేటరీ బోర్ (అప్సడా) ఏర్పాటు చేశాం. సీడ్, ఫీడ్ మార్కెటింగ్‌లో సమస్యలు వస్తే పరిష్కరించాం. అక్వా రైతులకు యూనిట్‌కు రూ.1.50కే విద్యుత్ అందించాం. రొయ్యలకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకున్నాం. మద్దతు ధర తగ్గకుండా మానిటర్ చేశాం. ఐదేళ్లలో సబ్సిడీ కింద రూ.3,306 కోట్లు చెల్లించాం. ఇందులో చంద్రబాబు ఎగ్గొట్టిన రూ.401 కోట్ల బకాయిల్ని మేమే చెల్లించాం. ఫీడ్‌రేట్లు, ధరల విషయంలో ఎప్పటికప్పుడు మానిటర్ చేశాం. 35 అక్వా ప్రాంతాల్లో ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌లు పెట్టాం. ఆర్బీకేల పరిధిలో ఫిషరీస్ అసిస్టెంట్‌లను నియమించాం. మా హయాంలో అక్వా ఎగుమతుల విలువ రూ.20 వేల కోట్లు. బెస్ట్ మెరైన్ స్టేట్ అవార్డు కూడా అందుకున్నాం అని జగన్ గుర్తు చేశారు. కానీ, చంద్రబాబు మేం తెచ్చిన చట్టాన్ని నిర్వీర్యం చేశారు. ఇప్పుడు ఏపీలో అక్వా రైతులు పరిస్థితి దయనీయంగా మారింది. ఈ రోజు కేజీ రొయ్య కౌంట్ రూ.230 దాటని పరిస్థితి. నాలుగు నెలల్లో ఫీడ్‌పై కేజీకి 14-16 రూపాయలు ఎడా పెడా పెంచేశారు. ఏకపక్షంగా ధరలు పెంచొద్దని అనేకసార్లు చెప్పాం. ఇష్టానుసారం ఫీడ్ ధరలు పెంచుకుంటూ వచ్చారు. రేట్లు పెంచితే పెంచారు.. తగ్గినప్పుడు తగ్గించరా?. ముష్టి వేసినట్లు రూ.2 లు తగ్గిస్తే సరిపోతుందా?. చంద్రబాబు తీరు వంద కొరడా దెబ్బలు కాదు.. 98 కొరడా దెబ్బలే అన్నట్లు ఉంది అని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోనీ.. చంద్రబాబు అక్వా రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చారా?. చంద్రబాబు ప్రతీ అడుగు మోసం.. మోసం. నరసాపురంలో మేం తెచ్చిన ఫిషరీస్ వర్సిటీని నిలిపివేశారు. రూపాయిన్నర విద్యుత్‌కు కోత పెట్టారు. రైతులకు ఇవ్వాల్సిన 12 వేల విద్యుత్‌కనెక్షన్లు పెండింగ్‌లో ఉన్నాయి. అక్వా రైతులకు కొత్తగా ట్రాన్స్‌ఫార్మర్‌లు ఇవ్వడం లేదు. ఫలితంగా.. జనరేటర్‌లు పెట్టుకుని సాగు చేసే పరిస్థితి ఏర్పడింది. ఆఖరికి.. భీమవరం మెడికల్ కాలేజీ పనులు కూడా నిలిపివేశారు అని జగన్ అన్నారు. అక్వా రైతుల కష్టాలు నాకు తెలుసు.. నేనున్నాను. రైతుల కోసం ఉద్యమబాట పడతాం. మూడేళ్ల తర్వాత మన రైతు ప్రభుత్వం వస్తుంది. అప్పుడాకు పూర్వవైభవం తెస్తాం. చంద్రబాబు సిండికేట్‌ను కూకటి వేళ్లతో సహా పెలికిస్తాం" అని వైఎస్ జగన్ ఉద్ఘాటించారు.

# 'అభయ' కార్యక్రమాన్ని ప్రారంభించిన అనిత

అమరావతి,: సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు చాలా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రజలకు హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. సైబర్ నేరాలపై ఓ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అనకాపల్లి జిల్లాలోని వేంపాడు టోల్ ప్లాజా సమీపంలోని భారతి కన్వెన్షన్‌లో 'అభయ' కార్యక్రమాన్ని హోం మంత్రి అనిత ప్రారంభించారు. ఈ సందర్భంగా 'అభయ' పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, 'మహిళల భద్రత - మా బాధ్యత' అంటూ అనకాపల్లి పోలీసులు మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ప్రశంసించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఎన్నో పోరాటాల వలన మహిళలకు స్వేచ్ఛ వచ్చిందని గుర్తు చేశారు. మహిళలకు ధైర్యం కల్పించడానికి 'అభయ' కార్యక్రమాన్ని పోలీసులు ప్రారంభించారని తెలిపారు. చట్టాలపై అందరికీ అవగాహన ఉండాలని మంత్రి అనిత అభిప్రాయపడ్డారు. శక్తి యాప్, శక్తి టీమ్స్ ద్వారా మహిళలకు రక్షణ కల్పిస్తున్నామని చెప్పారు. పిల్లలను తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారని... కష్టపడి చదువుకొని, ఉన్నత స్థాయికి వెళ్ళాలని ఈ సందర్భంగా పిల్లలకు ఆమె సూచించారు. ఆడపిల్లలు ధైర్యంగా ఉండాలని అనిత సూచించారు. ఎవరైనా మిమ్మల్ని ఇబ్బంది పెడితే తక్షణమే 112కి కాల్ చేయాలని అన్నారు. చట్టాలు చాలా కఠినంగా ఉన్నాయని వివరించారు. బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకండి అంటూ పిల్లలకు హితవు పలికారు. ప్రతి పాఠశాల, కళాశాలల్లో కూడా అభయ ఫిర్యాదుల బాక్సులు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.

# దొరసానిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి లోకేశ్

మొదటి పేజి తరువాయి

విద్యతో పాటు అంతర్జాతీయ వ్యవహారాలపై అవగాహన పెంచుకోవాలని సూచిస్తూ, "ఇరాన్-అమెరికా యుద్ధాన్ని ఎంతమంది గమనిస్తున్నారు?" అని ప్రశ్నించారు. శారీరక వ్యాయామం ప్రాముఖ్యతను వారికి వివరించారు. విద్యార్థులను ఉద్దేశించి మంత్రి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "నా భవిష్యత్ మీపైనే ఆధారపడి ఉంది. మీకు మంచి మార్కులు రాకపోతే, నా మంత్రి పదవికి మార్కులు కూడా పోయినట్లే" అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, తల్లికి వందనం వంటి పథకాలతో పాటు పుస్తకాలు, యూనిఫాం వంటి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. మధ్యాహ్న భోజనం నాణ్యతపై ఆరా తీయగా, భోజనం బాగుందని విద్యార్థులు బదులిచ్చారు. అనంతరం పాఠశాల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. లెర్నింగ్ అవుట్‌కమ్స్‌లో పాఠశాలకు కేవలం 1.3 స్టార్ రేటింగ్ రావడంపై ప్రిన్సిపాల్ ఏ.ధనలక్ష్మిని ప్రశ్నించారు. విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉండటంపై ఆరా తీసి, దీనిపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పనితీరులో వెనుకబడిన పాఠశాలలపై ఎంఈవోలు ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్షించాలని సూచించారు. ఏపీని విద్యలో ఒక మోడల్‌గా నిలపడమే లక్ష్యమని, దీనికి ఉపాధ్యాయుల సహకారం ఎంతో అవసరమని మంత్రి పేర్కొన్నారు. వచ్చే ఏడాదికి 4 స్టార్ రేటింగ్ సాధిస్తామని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హామీ ఇచ్చారు. తనిఖీ అనంతరం మంత్రి నారా లోకేశ్ విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ఫొటోలు దిగారు.

## "విద్యార్థి దశ నుంచే నైపుణ్యాలు అలవడాలి": ప్రిన్సిపల్ అశోక్ నాయక్



మంత్రాలయం, శివసూర్య, జూలై 15:మంత్రాలయం మండలం రాచమర్రి మోడల్ స్కూల్లో వరల్డ్ యూత్ స్కిల్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు, బృంద చర్చలు, డ్రాయింగ్ పోటీ, రోల్ ప్లే కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు అన్ని పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపల్ పి. అశోక్ నాయక్ మాట్లాడుతూ, "విద్యార్థి దశ నుంచే నైపుణ్యాలపై దృష్టి సారిస్తే భవిష్యత్తులో సొంతంగా బ్రతకడానికి, ఉపాధి అవకాశాలు పొందడానికి అవకాశం ఉంటుంది. ప్రతి విద్యార్థి తమలోని నైపుణ్యాలను గుర్తించి వాటిని మెరుగుపరుచుకోవాలి" అని సూచించారు.అనంతరం వివిధ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపల్ పి. అశోక్ నాయక్, వైస్ ప్రిన్సిపల్ కె. ప్రసాద్, ఎం. నళిని, వృత్తి విద్యా శిక్షకులు ఎస్. రవిబాబు, సి. పంపయ్య చేతుల మీదుగా సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాంపురం చర్చి నిర్మాణానికి రూ.50,000 విరాళం



మంత్రాలయం,శివసూర్య, జూలై 15:మంత్రాలయం మండలం రాంపురం గ్రామంలో నిర్మిస్తున్న చర్చి నిర్మాణానికి రూ.50,000 విరాళం అందింది.ఈ విషయాన్ని చర్చి పాస్టర్ రెవరెండ్ యేసన్న తెలియజేశారు. మండలంలోని బూదూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు జక్కయ్య ఈ విరాళాన్ని అందించినట్లు పేర్కొన్నారు.విరాళం అందజేసిన అనంతరం జక్కయ్య మాట్లాడుతూ, "దేవుని పని కోసం తన వంతు సహాయం చేస్తున్నాను. చర్చి నిర్మాణం త్వరగా పూర్తయి ప్రజలందరికీ ఉపయోగపడాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు.పాస్టర్ యేసన్న వైసీపీ నాయకుడు జక్కయ్యను అభినందిస్తూ, ఆయన సేవను కొనియాడారు. దాతల సహాయంతో చర్చి నిర్మాణం త్వరగా పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు రాజు, థామస్, రవి తదితరులు పాల్గొన్నారు.

## కే జీ బీ వీ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే

### ఆహార నాణ్యతపై ఆరా -- లోపాలపై సిబ్బందిపై ఎమ్మెల్యే ఆగ్రహం

పరిశుభ్రత, భోజన ఏర్పాట్ల మెరుగుపర్చాల ని సిబ్బందికి ఆదేశం



మెళియాపుట్టి, శివసూర్య, జులై 15 : పాతపట్నం నియోజకవర్గంలోని హిరమండలం మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) వసతి గృహాన్ని పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు బుధవారం



ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో విద్యార్థినులకు అందిస్తున్న ఆహారం, మెనూ అమలు, నాణ్యత తదితర అంశాలపై విద్యార్థినులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. భోజన ఏర్పాట్లలో ఉన్న లోపాలపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, విద్యార్థినుల ఆరోగ్యంతో రాజీ పడే పరిస్థితి ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండకూడదని సిబ్బందికి హెచ్చరించారు.అనంతరం చేతులు కడుక్కునే ప్రదేశం, డైనింగ్ హాలు, స్టోర్ రూములను పరిశీలించి, పరిశుభ్రత లోపించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.పాఠశాల ప్రాంగణం, వసతి గృహం పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు విద్యార్థినులకు నాణ్యమైన, పోషకాహారం అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు."విద్యార్థినుల సంక్షేమం, ఆరోగ్యం, విద్య విషయంలో నిర్లక్ష్యానికి తావు ఉండదు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు ప్రతి విద్యార్థినికి సక్రమంగా అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి" అని స్పష్టం చేశారు.

## మంత్రాలయం బస్టాండ్ లో ప్రయాణికులకు తాగునీటి సదుపాయం



మంత్రాలయం,శివసూర్య, జూలై 15:మంత్రాలయం ఏపీఎస్ఆర్టీసీ బస్టాండుకు వచ్చే భక్తులు, ప్రయాణికుల సౌకర్యార్థం తాగునీటి సదుపాయం కల్పించినట్లు ఎమ్మిగనూరు డిపో మేనేజర్ మద్దిలేటి నాయుడు తెలిపారు. బస్టాండు ఆవరణలో వాటర్ క్యాన్స్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రయాణికులు ఎలాంటి ఇబ్బంది లేకుండా మంచినీరు అందుబాటులో ఉంచామన్నారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ మద్దిలేటి నాయుడు మాట్లాడుతూ, "బస్టాండ్ కు వచ్చే ప్రయాణికులకు, భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు గురి కాకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తాము. తాగునీరు, శుభ్రత, కూర్చునే వసతి, రాత్రి సమయంలో వెలుతురు వంటి ప్రాథమిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాము. ప్రయాణికులు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి" అని కోరారు.బస్టాండ్ లో పారిశుద్ధ్యం పాటించాలని, ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని మేనేజర్ తెలిపారు.

## విద్యార్థులకు సైబర్ నేరాలు, డ్రగ్స్ పై అవగాహన



మంత్రాలయం,శివసూర్య, జూలై 15:మంత్రాలయం ఎస్ఐ మల్లికార్జున ఆధ్వర్యంలో మండలంలోని వగరూరు జడ్పీహెచ్ స్కూల్, మంత్రాలయం పరిమళ పాఠశాలలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సైబర్ నేరాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, మహిళలకు సంబంధించిన సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఎస్ఐ మల్లికార్జున మాట్లాడుతూ, "విద్యార్థులు సోషల్ మీడియా వాడకంలో అప్రమత్తంగా ఉండాలి. తెలియని లింకులు క్లిక్ చేయడం, వ్యక్తిగత సమాచారం షేర్ చేయడం వల్ల సైబర్ నేరాల బారిన పడే అవకాశం ఉంది. అలాగే చెడు అలవాట్లకు, డ్రగ్స్ కు దూరంగా ఉండాలి. చదువుపైనే దృష్టి పెట్టి మంచి భవిష్యత్ నిర్మించుకోవాలి" అని సూచించారు.మహిళల భద్రత, హక్కుల గురించి కూడా వివరించారు. ఎవరైనా వేధింపులకు గురైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, దిశ యాప్, 100 నెంబర్ ఉపయోగించుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన టీ డీ పీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే





మెళియాపుట్టి, శివ సూర్య జులై 15: పాతపట్నం నియోజకవర్గం హిరమండలం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....,పార్టీ కార్యాలయం కార్యకర్తలకు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే సేవా కేంద్రంగా పనిచేస్తుందని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేయడంలో పార్టీ కార్యాలయం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 230 లక్షల నిధులతో పి.ఎం. జన్మన్ హాస్టల్ భవనాన్ని ప్రారంభించిన

శాసనసభ్యులు : మామిడి గోవిందరావు

---- గిరిజన విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాల కల్పనకు మరో ముందడుగు



మెళియాపుట్టి, శివ సూర్య, జూలై 15: పాతపట్నం నియోజకవర్గం హిరమండలం మండలం (గొట్ట) గ్రామంలో పి.ఎం.జన్మన్ పథకం కింద రూ.230.00 లక్షల నిధుల వ్యయంతో నిర్మించిన హాస్టల్ భవనాన్ని శాసనసభ్యులు మామిడి గోవిందరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...., గిరిజన,వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సురక్షితమైన, ఆధునిక వసతి సౌకర్యాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పి.ఎం. జన్మన్ పథకం ద్వారా నిర్మించిన ఈ హాస్టల్ భవనం విద్యార్థులకు మెరుగైన విద్యాభ్యాస వాతావరణాన్ని అందించడంతో పాటు వారి విద్యా ప్రగతికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐదు మండలాలకు చెందిన ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## 10వ తరగతి లో 500 మార్కులు పైబడిన విద్యార్థులకు ప్రోత్సాహకం



మెళియాపుట్టి, శివ సూర్య జూలై 15: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెంబూరు నందు గత విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షల్లో 500 మార్కులు పైబడి తెచ్చుకున్న విద్యార్థిని విద్యార్థులకు దివ్వెల జగదీష్ చంద్ర విద్యాసాగర్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చదువుల విశ్వనాథం అధ్యక్షతన అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు అనేవి విద్యార్థులను ఉత్సాహపరుస్తూ మరిన్ని విజయాలు సాధించడానికి దోహదపడతాయని, తర్వాత వచ్చే విద్యార్థులకు ప్రేరణని ఇస్తాయని తెలియజేస్తూ ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయాన్ని అందించిన దివ్య జగదీష్ చంద్ర విద్యాసాగర్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసి... విద్యార్థులకు ప్రతి ఒక్కరికి ఐదు వేల రూపాయలు చొప్పున 22 మంది విద్యార్థులకు లక్ష పదివేల రూపాయలను బహుమానం ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జగదీష్ చంద్ర విద్యాసాగర్ మాట్లాడుతూ... వచ్చే విద్యా సంవత్సరంలో 50 మంది పైబడి విద్యార్థులు 500 మార్కులు తెచ్చుకున్నట్లయితే విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు కూడా నా తరపున బహుమతులు అందజేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పాఠశాల కమిటీ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి యోగ సంజీవినిల ఉపయోగపడుతుంది

- యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి



కర్నూలు,శివసూర్య, జూలై 15:యోగ సాధన సహజ ఆరోగ్య రక్షణ కవచంలా పనిచేస్తుందని,శారీరక-మానసిక ఆరోగ్య పరిరక్షణకు యోగ సాధన అత్యంత అవసరమని యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కర్నూలు నగరంలోని యునైటెడ్ క్లబ్ ఆవరణలో జరిగిన జిల్లా స్థాయి యోగా పోటీలను యునైటెడ్ క్లబ్ కోశాధికారి సుధాకర్ గౌడ్,రాష్ట్ర యోగ సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి, పోటీల అబ్జర్వర్ శ్రీనివాసులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ప్రతిభ కనబట్టి త్వరలో జరగబోయే 51వ రాష్ట్రస్థాయి యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ లో జిల్లా తరఫున పాల్గొని విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను యోగా సాధనవైపు ప్రోత్సహించడం అభినందనీయం అన్నారు.అనంతరం యునైటెడ్ క్లబ్ కోశాధికారి సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతిభగల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు



యునైటెడ్ క్లబ్ ఎల్లప్పుడు సహకారం అందిస్తుంది అన్నారు. దైనందిక జీవితంలో ప్రతిరోజు యోగా సాధనను అలవాటు చేసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని సూచించారు.ఈ పోటీలకు జిల్లా నలుమూల నుంచి 400 మంది క్రీడాకారులు పోటీలకు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా యోగా సంఘం కార్యదర్శి మునిస్వామి,వ్యాయామ ఉపాధ్యాయులు విష్ణు, గంగాధర్,అక్బర్, తదితరులు హాజరయ్యారు.

## నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా కిల్లి వెంకటరావు బాధ్యతల స్వీకరణ

### --- శాంతిభద్రతల పరిరక్షణే నా ధ్యేయం



మెళియాపుట్టి, శివ సూర్య జూలై 15: శ్రీకాకుళం జిల్లా సరిహద్దు నియోజకవర్గ కేంద్రమైన పాతపట్నం పోలీస్ సర్కిల్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ (సిఐ) గా కిల్లి వెంకటరావు బుధవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రం నుండి బదిలీపై పాతపట్నం వచ్చిన ఆయనకు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఘనస్వాగతం పలికారు. ఇప్పటివరకు ఇక్కడ సిఐగా విధులు నిర్వర్తించి, ప్రజాదరణ పొందిన సన్యాసినాయుడు శ్రీకాకుళం జిల్లాలోని ఆమదాలవలస సర్కిల్కు బదిలీ కావడంతో, ఆయన స్థానంలో కిల్లి వెంకటరావు బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా నూతన సిఐ కిల్లి వెంకటరావు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.... పాతపట్నం సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు తాము మొదటి ప్రాధాన్యత ఇస్తామని, సమాజంలో శాంతియుత వాతావరణాన్ని దెబ్బతీసే ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు సాగినా సహించేది లేదని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఒడిశా సరిహద్దు ప్రాంతం కావడంతో గంజాయి, ఇతర నిషేధిత ఉత్పత్తుల రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచుతామని, అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ వ్యవస్థ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ప్రజలు తమ సమస్యలను నిస్సంకోచంగా పోలీసుల దృష్టికి తీసుకురావచ్చని, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. నేరాల నియంత్రణలో, సమాజంలో శాంతి సామరస్యాలను కాపాడటంలో ప్రజలు, యువత పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆయన కోరారు. అనంతరం పోలీస్ స్టేషన్ లోని రికార్డులను పరిశీలించి, సిబ్బందితో మాట్లాడి సర్కిల్ పరిధిలోని లా అండ్ ఆర్డర్ పరిస్థితిపై ప్రాథమిక సమీక్ష నిర్వహించారు.

## మంత్రాలయం రాఘవేంద్ర స్వామి హుండీ లెక్కింపు పూర్తి



మంత్రాలయం, శివసూర్య, జూలై 15:మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో జూన్, జూలై 2026 నెలలకు సంబంధించి 22 రోజుల హుండీని లెక్కించారు.మేనేజర్ ఎస్.కె. శ్రీనివాసరావు, ఏవో మాధవ శెట్టి, ఇంజనీర్ సురేష్, కోనాపూర్ సెక్యూరిటీ సూపర్వైజర్లుమరియు దేవదాయశాఖ అధికారుల పర్యవేక్షణలో లెక్కింపు ప్రక్రియ జరిగింది.లెక్కింపులో నగదు రూ.3,60,37,959, నాణేలు రూ.10,97,300వచ్చాయి. మొత్తం రూ.3,71,35,259 కానుకగా లభించింది. అలాగే బంగారం 23 గ్రాములు, వెండి 1085 గ్రాములు కూడా భక్తులు సమర్పించారు.లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయిందని మఠం అధికారులు తెలిపారు.

## : "మన డబ్బులు-మన లెక్కలు'పై అవగాహన సదస్సు



మెళియాపుట్టి, శివ సూర్య జూలై 15: స్థానిక మెళియాపుట్టి మండల కేంద్రం వెలుగు కార్యాలయంలో 'మన డబ్బులు-మన లెక్కలు' కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోసమాల పి ఎ సి ఎస్ చైర్మన్ సలాన మోహనరావు తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు నంబాల వెంకటరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం వెలుగు ఆధ్వర్యంలో మహిళలకు, వి వో ఏ లకు "సూపర్ లేడీస్ యాప్" అవగాహన సదస్సు నిర్వహించారు. డ్వాక్రా మహిళలు తమ పొదుపు, రుణాల వివరాలను స్వయంగా తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ యాప్ అందుబాటులోకి తీసుకు వచ్చిందని వెలుగు ఏపీఎం త్రినాధమ్మ తెలియజేశారు.ఈ నెల 18న పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు చేతుల మీదుగా ఈ యాప్ ప్రారంభించబడుతున్న నేపథ్యంలో, ముందస్తు ఏర్పాట్లలో భాగంగా సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నట్లు ఏ పి ఎం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, తెలుగు యువత అధ్యక్షుడు బసవ పరమేశ్వర్ రెడ్డి, జాడుపల్లి ఎంపీటీసీ ప్రతినిధి కదంబాల పైడిరాజు, అడ్డాల శ్రీనివాసరావు,తదితర కూటమి నాయకులు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రాలయం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా



మంత్రాలయం,శివసూర్య, జూలై 15:బ్యాంకు లోన్ తీసుకోలేని రైతులకు, పట్టా రైతులకు బీమా గడువు పొడిగించాలని కోరుతూ రైతులు బుధవారం మంత్రాలయం తహశీల్దార్ రమాదేవికి వినతిపత్రం అందజేశారు. వివిధ గ్రామాల రైతులు తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. అనంతరం వినతిపత్రం ఇచ్చారు. సీఎంసీ సెంటర్ మూసివేయడంతో తాము ఇబ్బంది పడుతున్నామని, వెంటనే కేంద్రాన్ని పునఃప్రారంభించాలని రైతులు కోరారు.

## విద్యుత్ బిల్లులను డిజిటల్ పద్ధతిలోనే చెల్లించండి: ఏఈ



మంత్రాలయం,శివసూర్య, జూలై 15:ప్రజలందరూ విద్యుత్ బిల్లులను డిజిటల్ పద్ధతిలోనే చెల్లించాలని మంత్రాలయం ఏఈ గోవిందు విజ్ఞప్తి చేశారు. గ్రామ సచివాలయం, ఇంటర్నెట్ సెంటర్, ఘాఘాణజూ మొబైల్ యాప్ ద్వారా సులభంగా బిల్లులు చెల్లించవచ్చన్నారు. ఇంటింటికి వచ్చే నగదు వసూళ్ల కోసం వేచి ఉండవద్దని సూచించారు. సకాలంలో డిజిటల్ పద్ధతిలో బిల్లులు చెల్లించడం వల్ల విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉంటుందని, ప్రజలకు నాణ్యమైన సేవలు అందుతాయని తెలిపారు.

## నేడు రైతుల పక్షపాతి కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ 2 వ వర్ధంతి సభను జయప్రదం చెయ్యండి

సింగరేణి సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో చిత్ర పటానికి ఘన నివాళ్లు

ఖమ్మం లో రామనర్సయ్య విజ్ఞానా కేంద్రంలో రెండో వర్ధంతి సభ

సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకుడు గుగులోత్ తేజ నాయక్



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : ¯, జులై 15 : మండలంలోని మాదారం గ్రామంలో సిపిఎంఎల్ మాస్ లైన్ సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ చిత్రపటానికి పూలతో నివాళ్లు అర్పించిన కమ్యూనిస్ట్ నాయకులు. ఈ సందర్భంగా మాస్ సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకుడు గుగులోత్ తేజ నాయక్ మాట్లాడుతూ 16 న రైతుల పక్షపాతి రాయల చంద్రశేఖర్ 2 వ వర్ధంతి నీ జయప్రదం చెయ్యాలని కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది . ఈ సందర్భంగా గా మాట్లాడుతూ దేశంలో పాలకులు మారుతున్నారు కానీ రైతుల జీవితాలు మారటం లేదని అలాంటి రైతాంగం కోసం ఆహార్నిశలు శ్రమించి వారి హక్కుల కోసం జీవితాన్ని త్యాగం చేసిన ఆదర్శ రైతుల పక్షపాతి అమరుడు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ రెండో వర్ధంతి సభ జూలై 16వ తారీఖున ఖమ్మం లో రామ నరసయ్య విజ్ఞానకేంద్రంలో జరుగుతుంది. అఖిలభారత ఐక్య రైతు సంఘం ( ఏఐయుకేఎస్) ఖమ్మం జిల్లా డివిజన్ తేజ నాయక్ ఆయన ఉన్నారు అన్నారు. ఈరోజు జరిగిన సిపిఐ(ఎంఎల్ )మాస్ లైన్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల నాయకుడు అధ్యక్షులుగా పులకాని సత్తిరెడ్డి బాధ్యతలు నిర్వహించారు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ రైతాంగ ఉద్యమంలో అఖిలభారత స్థాయి నాయకుడిగా ఉత్తర దేశ పర్యటన చేశారని. చరిత్రక మైన ఢిల్లీ సరిహద్దులో కొనసాగిన రైతాంగ పోరాటంలో పాల్గొని మూడు నల్ల చట్టాలను రద్దు చేసేంతవరకు చంద్రశేఖర్ పోరాటం ఆగలేదని తేజా నాయక్ అన్నారు. కామ్రేడ్ చంద్రశేఖర్ అమరుడై 2026జూలై 16 కు రెండు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఖమ్మం లో రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో రెండో వర్ధంతి సభను జరుపుకోబోతున్నామని సభను విజయవంతం చేయాలని కోరారు. ఎమర్జెన్సీ అనంతరం సిపిఎంఎల్ పార్టీ ఇచ్చిన పిలుపుని అందుకోనీ అధ్యక్షునిగా. రాష్ట్ర నాయకుడిగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ బాధ్యతలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కమిటీ సభ్యుడు రావుల నాగేశ్వరావు. సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ మండల కమిటీ నాయకుడు కోయిల శ్రీనివాసరావు, ( లారీ డ్రైవర్) పార్టీ సానుభూతిపరులు పబ్బుల రాము పోలే పోయిన పెద్దవెంకన్న గుంపిడి నరేందర్ బుచ్చి రాములు ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. .హైదరాబాద్ మహాధర్నాకు నల్గొండ నుంచి బయలుదేరిన సీపీఎం నాయకులురాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించిన మహాధర్నాలో పాల్గొనేందుకు నల్గొండ పట్టణం నుంచి బయలుదేరిన వాహనాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాశం జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా హాశం మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఆ హామీలను విశ్వసించి నిరుద్యోగ యువత కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చిందన్నారు. అయితే ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఉద్యోగాల భర్తీ విషయంలో ఎలాంటి చిత్తశుద్ధి చూపకపోవడంతో నిరుద్యోగులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని విమర్శించారు.రంగారెడ్డి జిల్లాలో ప్రకటించిన యూత్ డిక్లరేషన్ ప్రకారం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఖాళీలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, నేడు ఆ హామీలను అమలు చేయకుండా మాట తప్పిందని అన్నారు.రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 19,000 పోలీస్ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, ఎన్నికల హామీ ప్రకారం నిరుద్యోగ భృతి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలోని అన్ని శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి నిర్దిష్టమైన జాబ్ క్యాలెండర్ ప్రకటించి, నియామకాలపై కాలపరిమితితో కూడిన కార్యాచరణను వెల్లడించాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం ఏటా కోటి ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ కూడా అమలు కాకుండా మిగిలిపోయిందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి ఉద్యోగాల భర్తీ ప్రక్రియను ప్రారంభించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువతను ఐక్యం చేసి మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా, పట్టణ, మండల నాయకులు బండ శ్రీశైలం, ఎం.డి. సలీమ్, దండెంపల్లి సత్తయ్య, నలపరాజు సైదులు, మల్లం మహేష్, బొల్లు రవీందర్, ఎం. కిరణ్, కందె యాదగిరి, ఎం.డి. ఆదిల్, రాజేష్, నవదీప్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రం, ప్రీ-ప్రైమరీ పాఠశాల ప్రారంభోత్సవం. పాల్గొన్న మాజీ ఎంపీపీ జె. విజయ్ కుమార్.




గట్టు,(శివసూర్య )జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం చాగదోన గ్రామంలో భవిష్య భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పునరుద్ధరించిన అంగన్వాడీ కేంద్రాన్ని మాజీ ఎంపీపీ జె.విజయ్ కుమార్ గ్రామ సర్పంచ్ జె. వీరేష్ స్వామి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జె. విజయ్ కుమార్ మాట్లాడుతూ, భవిష్య భారత్ ఫౌండేషన్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామిగా నిలవడం అభినందనీయమని తెలిపారు.పునరుద్ధరించిన అంగన్వాడీ కేంద్రాన్ని సక్రమంగా నిర్వహించి, చిన్నారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ కేంద్రానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.అనంతరం రాష్ట్ర ప్రభుత్వం నూతన విధానంలో ప్రారంభించిన ప్రీ–ప్రైమరీ పాఠశాలను గ్రామ సర్పంచ్ జె. వీరేష్ స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో జె. విజయ్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై శ్రద్ధగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యు. ఆంజనేయులు, ఉపసర్పంచ్ రంగన్న, జీహెచ్ఎం రామ్మూర్తి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అయ్యాస్వామి, గ్రామ పెద్దలు శివప్ప జె.పరమేశ్వరయ్య, ఈ.హరిచంద్ర గౌడ్, వార్డు సభ్యులు విజయ్, మునిస్వామి, నాగన్న బడేసాబ్, తదితరులు పాల్గొన్నారు.

## డీ.డీ.ఎన్.ఎస్ రాష్ట్రఉపాధ్యక్షులుగా చక్రవర్తి చార్యులు వాసుదేవశర్మకుశుభాభివందనాలు



గద్వాల, శివసూర్య జూలై 15 : తెలంగాణ రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం (డీ.డీ.ఎన్.ఎస్) రాష్ట్ర స్థాయి సమావేశంలో జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు చక్రవర్తి చార్యులు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గత మూడు సంవత్సరాలుగా జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడిగా సమర్థవంతంగా సేవలందిస్తూ అర్చకుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన చక్రవర్తి చార్యుల సేవలను గుర్తించిన రాష్ట్ర సంఘం నాయకత్వం ఆయనను రాష్ట్ర ఉపాధ్యక్ష పదవికి ఎన్నుకుంది.ఈ సందర్భంగా చక్రవర్తి చార్యులు మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి రాష్ట్ర ఉపాధ్యక్ష పదవికి ఎన్నుకున్న రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర అర్చక సంఘ సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ పదవితో తన బాధ్యత మరింత పెరిగిందని పేర్కొన్న ఆయన, రాష్ట్రవ్యాప్తంగా ధూప దీప నైవేద్య అర్చకుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం మరింత అంకితభావంతో అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. అర్చకుల ఐక్యతను బలోపేతం చేస్తూ వారి అభ్యున్నతికి రాష్ట్ర సంఘంతో కలిసి నిరంతరం పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (సర్ ) కార్యక్రమాన్ని పారదర్శకంగా, గడువు లోగా పూర్తి చేయాలి..జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

అర్హులైన ప్రతి ఓటరుకు ఎస్ఐఆర్ తుది ఓటరు జాబితాలో స్థానం కల్పించడమే లక్ష్యం

వంద శాతం డిజిటలైజేషన్ కోసం ప్రజా ప్రతినిధులు,

రాజకీయ పార్టీల ప్రతినిధులు చురుకైన పాత్ర పోషించాలి

మ్యాపింగ్ పూర్తికాని ఓటర్లు నోటీసులు అందిన వెంటనే

అవసరమైన పత్రాలు సమర్పించాలి

అవసరమైన ధృవీకరణ పత్రాల కోసం మీ సేవ ద్వారా దరఖాస్తు

చేస్తే వెంటనే జారీ చేస్తాం

రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ కార్యక్రమంపై

సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, జూలై– 15: :ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ --సర్ ) కార్యక్రమాన్ని భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ఎస్ఐఆర్ కార్యక్రమ పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్. కార్యక్రమంలో భాగంగా బీఎల్ఓలు జూలై 24 వరకు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూలై 24 నాటికి పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ పూర్తి చేసి, జూలై 31న ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురిస్తామని తెలిపారు. జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరించి, సెప్టెంబర్ 28 నాటికి వాటిని పరిష్కరించి అక్టోబర్ 1న తుది ఓటరు జాబితాను ప్రచురిస్తామని తెలిపారు.జిల్లాలో మొత్తం 1,460 పోలింగ్ స్టేషన్లు, 12,43,781 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటి వరకు 8,48,491 మంది ఓటర్ల వివరాలను డిజిటలైజ్ చేశామని తెలిపారు. ఇది 68.22 శాతం పురోగతికి సమానమని, ఇంకా 3,95,290 మంది ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ పూర్తి చేయాల్సి ఉందన్నారు.ఇప్పటికే డిజిటలైజ్ చేసిన వివరాల్లో సుమారు 72 వేల ఓట్లకు సంబంధించిన అనామలీలుగా గుర్తించామని, వాటిని రానున్న రెండు నెలల్లో విచారణ ద్వారా పరిష్కరిస్తామని తెలిపారు.సుమారు 25 వేల మంది ఓటర్లు కేవలం ఎన్యూమరేషన్ ఫారాలను మాత్రమే సమర్పించి, అవసరమైన వివరాలు నమోదు చేయకపోవడంతో మ్యాపింగ్ జరగలేదని తెలిపారు. అటువంటి వారికి నోటీసులు జారీ చేస్తామని, నోటీసులు అందిన వెంటనే అవసరమైన ధృవీకరణ పత్రాలు సమర్పిస్తే పరిశీలించి, అర్హులైన వారి పేర్లను తుది ఓటరు జాబితాలో చేర్చుతామని స్పష్టం చేశారు.డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదలైన తర్వాత మ్యాపింగ్ సక్రమంగా జరగని వారి వివరాలపై ఎన్నికల అధికారులు సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీచేస్తారని తెలిపారు. నోటీసులకు నిర్దేశిత సమయంలో స్పందించి అవసరమైన పత్రాలు సమర్పిస్తే వాటిని పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరి పేరును తుది ఎస్ఐఆర్ ఓటరు జాబితాలో చేర్చుతామని అన్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో 12 రకాల ధ్రువీకరణ పత్రాలను ఆధారాలుగా పరిగణిస్తామని కలెక్టర్ తెలిపారు. అవసరమైన పత్రాల కోసం ప్రజలు మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకుంటే సంబంధిత శాఖల ద్వారా వెంటనే జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఓటరుకు ఎస్ఐఆర్ తుది ఓటరు జాబితాలో స్థానం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.ప్రస్తుతం అధికారులు 85 శాతం వరకు డిజిటలైజేషన్ పూర్తి చేయగలరని, అయితే 100 శాతం పూర్తి కావాలంటే ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు. బీఎల్వోలు పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను ప్రజల నుంచి తిరిగి సేకరించేందుకు సహకరించాలని, ఓటర్లు పూర్తి వివరాలతో ఫారాలను అందజేసేలా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.వీలైనంత ఎక్కువ మంది ఓటర్ల మ్యాపింగ్ పూర్తయ్యేలా అందరూ కృషి చేయాలని, తక్కువ సంఖ్యలో మాత్రమే మ్యాపింగ్ కాని ఓటర్లు మిగిలితే వారికి అవసరమైన పత్రాలు సేకరించి తుది జాబితాలో చేర్చడం సులభమవుతుందని కలెక్టర్ అన్నారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఎన్యూమరేషన్ ఫారం అందని ఓటర్లు ఆన్‌లైన్ ద్వారా కూడా ఫారాన్ని పొందవచ్చని తెలిపారు. ఎవరికైనా ఫారం అందకపోతే వెంటనే సంబంధిత బీఎల్వోను సంప్రదించి ఫారం తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎస్డీసి సదానందం, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ఎన్నికల విభాగ డిటి అన్సారీ, అధికారులు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, బిజెపి పార్టీ ప్రతినిధులు వి. రాజేష్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు బెల్లం వేణుగోపాల్, మంకెన రమేష్, కె. వెంకట్ రావు, బిఆర్ఎస్వి ప్రతినిధి లింగనబోయిన సతీష్ బాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణ ప్రసాద్, సిపిఎం పార్టి ప్రతినిధి సిహెచ్. వెంకటేశ్వర్లు, సిపిఐ ఎం పార్టీ ప్రతినిధులు నెల్లూరి వీరబాబు, బీఎస్పీ పార్టీ ప్రతినిధి వేల్పుల రామయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలి జిల్లా విద్యాశాఖ సమీక్షలో ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి

ఎస్సెస్సీ టాపర్లకు సన్మానం, నగదు ప్రోత్సాహకాలు అందజేత



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 15 : ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని, అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ నాణ్యమైన విద్యను బోధించడం ద్వారా విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి సూచించారు. జిల్లాలో ఉత్తీర్ణత మెరుగుపడిందని, ఇదే స్ఫూర్తితో కృషి చేస్తూ నూటికి నూరు శాతం ఉత్తీర్ణత నమోదయ్యేలా చొరవ చూపాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో బుధవారం జిల్లా విద్యాశాఖ పనితీరుపై కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్ళు, గురుకులాల నిర్వహణ తీరుతెన్నులు, సాధించిన ఫలితాలు, మౌలిక సదుపాయాల స్థితిగతులు తదితర అంశాలపై సమీక్ష జరిపి, అధికారులకు దిశా నిర్దేశం చేశారు. విద్యా రంగానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కోట్లాది రూపాయలను వెచ్చిస్తున్నారని అన్నారు. విద్యా ప్రమాణాలను మెరుగుపర్చే విషయంలో ప్రభుత్వం ఎంతమాత్రం రాజీ పడబోదని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఒక్కో విద్యా సంస్థకు 200 కోట్ల రూపాయల చొప్పున ఖర్చు చేస్తూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను ఏర్పాటు చేస్తోందని, ఇవి కాకుండా అన్ని రకాల అధునాతన సదుపాయాలతో ప్రతి నియోజకవర్గంలో ఒకటి చొప్పున తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ నిర్మిస్తోందని గుర్తు చేశారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేలా సాంకేతిక విద్యకు తోడ్పాటును అందిస్తోందని అన్నారు. ప్రభుత్వ అభిమతానికి అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా తమ బాధ్యతను గుర్తెరిగి నాణ్యమైన విద్యను బోధిస్తూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో ప్రవేశాలు గణనీయంగా పెరిగేలా చూడాలన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులను ఆదర్శంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఆయా సబ్జెక్టులలో వెనుకంజలో ఉన్న విద్యార్థులను గుర్తించి, ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, నాణ్యమైన పౌష్టిక ఆహారం అందేలా చూడాలన్నారు. పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తాము కృషి చేస్తామని, విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన, క్రమశిక్షణ, నైతిక విలువలు పెంపొందించాల్సిన బాధ్యత మాత్రం ఉపాధ్యయులదేనని స్పష్టం చేశారు. పీఎంశ్రీ పాఠశాలల్లో పెండింగ్ లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిధులు వెనక్కి మళ్లిపోకుండా, ప్రతి పైసా వినియోగంలోకి వచ్చేలా నిర్దిష్ట గడువులోగా అదనపు తరగతి గదులు, ఇతర సౌకర్యాల మెరుగుదలకు సంబంధించిన పనులను పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, విద్యా రంగంలో నిజామాబాద్ జిల్లా పనితీరు సంతృప్తికరంగా ఉందని అన్నారు. ప్రభుత్వ బడులలో విద్యార్థులు ప్రవేశాల విషయంలో రాష్ట్రంలో నిజామాబాద్ జిల్లా ఐదవ స్థానంలో ఉందని, ఈ నెలాఖరు వరకు లక్ష్యానికి అనుగుణంగా ప్రవేశాలు పూర్తి చేసి జిల్లాను ముందంజలో నిలుపుతామని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుత విద్యా సంవత్సరంలో 21శాతం మేర ఎక్కువ ప్రవేశాలు జరిగాయని, నెలాఖరు నాటికి మరో 7శాతం ప్రవేశాలు పెంపొందించేలా కార్యాచరణతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలను మండల స్పెషల్ ఆఫీసర్లు, ఆర్.సీ.ఓలు, జిల్లా అధికారులు సందర్శిస్తూ నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలిస్తున్నారని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారం అందేలా ప్రతి పాఠశాలలో ఆహార భద్రతా కమిటీలను ఏర్పాటు చేయించామని తెలిపారు. బాలికల విద్యాలయాల్లో విద్యార్థినుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. మెరుగైన విద్యా బోధన అందించడం వల్ల ఈసారి పదవ తరగతిలో కేజీబీవీ, జ్యోతిబాపూలే, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ తో పాటు ప్రభుత్వ పాఠశాలల్లోనూ మంచి ఫలితాలు వచ్చాయని వివరించారు. ఈ సందర్భంగా ఎస్సెస్సీలో టాపర్లుగా నిలిచిన లహరిక, సౌజన్య, సంజన, లాస్య, అభిజ్ఞ తదితరులకు జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించగా, ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి తన తరపున ఒక్కొక్కరికి రూ. 5వేల చొప్పున నగదు పారితోషికం అందించి ప్రోత్సహించారు. ప్రభుత్వ బడులలో విద్యార్థులు ప్రవేశాలను పెంపొందించేందుకు కృషి చేసిన ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులను సైతం సన్మానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, అదనపు కలెక్టర్ భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, నుడా చైర్మన్ కేశ వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, రాష్ట్ర గౌడ సంక్షేమ సంఘం చైర్మన్ శేఖర్ గౌడ్, డీ.ఈ.ఓ అశోక్, డీ.ఆర్.డీ.ఓ సాయాగౌడ్, విద్యా శాఖ అధికారులు, ఆర్.సీ.ఓలు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన చక్రవర్తి చార్యులకు ఘన సత్కారం




గద్వాల, శివసూర్య జూలై 15 తెలంగాణ ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన జోగులాంబ గద్వాల జిల్లా అర్చక సంఘం జిల్లా అధ్యక్షులు వి. చక్రవర్తి చార్యులు గారిని రాష్ట్ర భాజపా నాయకులు రామచంద్ర రెడ్డి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా శాలువా కప్పి, పూలమాల వేసి నూతన బాధ్యతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నిక కావడం అర్చక సమాజానికి గర్వకారణమని, ఆయన నాయకత్వంలో అర్చకుల సంక్షేమానికి మరింత కృషి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సత్కార కార్యక్రమంలో రామచంద్ర రెడ్డి మిత్రబృందం ఐజ మండలం అధ్యక్షులు గోపాలకృష్ణ భగత్ రెడ్డి లక్ష్మణ్ గౌడ్ భీమన్న నాగరాజు తదితరులు పాల్గొని చక్రవర్తి చార్యులకు శుభాభినందనలు తెలియజేసి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## బదిలీ అయిన ఉపాధ్యాయురాలుకి ఘన సన్మానం.



నందవరం,శివసూర్య,జూలై 15: మండల పరిధిలోని నాగలదిన్నె గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాల (డిపి ఈపి) లో పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న ఎంటిఎస్ ఉపాధ్యాయురాలు సంధ్యారాణి నీ ఘనంగా సన్మానించారు. బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివ శంకర్ అధ్యక్షతన నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారులు గోవిందు రఘునాథ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమశిక్షణ, వృత్తి పట్ల నిబద్ధతతో విద్యార్థులకు చాలా చక్కగా బోధన చేశారని, విద్యార్థులతో మమేకమవుతూ పాఠ్యాంశాలతో పాటు సామాజిక విజ్ఞానాన్ని అందిస్తూ పాఠశాల విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేశారన్నారు. అంతేకాకుండా సన్మాన గ్రహీత సంధ్యారాణి కి వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు శాలువా పూలదండలతో పాటు పుష్పాభిషేకం చేశారంటే ఆమె పట్ల ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఎంతో అభిమానం, గౌరవం ఉంటే తప్ప ఈ రకమైన సన్మానం చేయడం నిజంగా మాకెంతో సంతోషదాయకమన్నారు. ఆమెకు భవిష్యత్తులో మంచి ఆయుష ఆరోగ్యం, అష్టైశ్వర్యాలు, ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరుకుంటున్నామన్నారు.





అనంతరం ప్రాథమిక పాఠశాల (మెయిన్) ప్రధానోపాధ్యాయులు అక్బర్ బాషా, గురజాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్ర మోహన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇబ్రహీంపురం ప్రధానోపాధ్యాయులు హరికృష్ణ ప్రసాద్, నందవరం స్పెషల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి శ్రీనివాసులు, ఇబ్రహీంపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, మండల విద్యాధికారి కార్యాలయ సిబ్బంది సిఆర్ఎంటిలు ఉరుకుందు, అనిల్ కుమార్, ఎం ఐ ఎస్ ప్రసాద్, డేటా ఎంట్రీ ఆపరేటర్ శైలజ లు తదితరులు పాల్గొని ఉపాధ్యాయురాలు సంధ్యారాణిని శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. చివరిగా సన్మాన గ్రహీత సంధ్యారాణి మాట్లాడుతూ మండల విద్యాధికారులు గోవిందు రఘునాథ్ లు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మండల విద్యాధికారి కార్యాలయ సిబ్బంది ఈ కార్యక్రమానికి విచ్చేసి నాపై మీరు చూపిన అభిమానాలు అనురాగ ఆప్యాయతలు ఎప్పటికీ మరిచిపోలేను అన్నారు.

## డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాటానికి మరో అడుగు

### వైఎం తండాలో ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో వ్యతిరేక కమిటీ ఏర్పాటు

-- జీవో 641 రద్దు వరకు ఉద్యమం కొనసాగిస్తామని స్పష్టం

కమిటీ అధ్యక్షుడిగా మిట్టు నాయక్ ఉపాధ్యక్షులుగా రాంచందర్ నాయక్, రుప్ల నాయక్

ప్రధాన కార్యదర్శిగా బిచ్య నాయక్



కొత్తూర్ జులై 15 సిద్ధాపూర్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ కొనసాగుతున్న ఉద్యమానికి మరో బలమైన ఊతం లభించింది. వైఎం తండాలో లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు రాంబాల్ నాయక్ ఆధ్వర్యంలో డంపింగ్ యార్డ్ వ్యతిరేక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులను ప్రకటించారు. సలహాదారులుగా ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాల్ నాయక్, మేకగూడ సర్పంచ్ రామావత్ రాజు నాయక్‌ను నియమించారు. కమిటీ అధ్యక్షుడిగా మీట్టు నాయక్, ఉపాధ్యక్షులుగా రాంచందర్ నాయక్, రుప్ల నాయక్, ప్రధాన కార్యదర్శిగా బిచ్య నాయక్, కార్యదర్శులుగా ఎల్. గోపాల్ నాయక్, సిద్ధాపూర్ సర్పంచ్ బసు నాయక్, రెడ్యా నాయక్, బాబురాజ్ నాయక్, వైఎం తండా సర్పంచ్ గోవింద్ నాయక్, పి. రమేష్ నాయక్, ఉపసర్పంచ్ వి. రాందాస్ నాయక్, లక్ష్మణ్ నాయక్‌లను నియమించారు. ఈ సందర్భంగా రాంబాల్ నాయక్ మాట్లాడుతూ.. సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, భవిష్యత్ తరాల జీవన ప్రమాణాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం సమంజసం కాదని అన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటును పూర్తిగా రద్దు చేయడమే తమ లక్ష్యమని, అందుకోసం పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రజల మనోభావాలను గౌరవించి ప్రతిపాదిత డంపింగ్ యార్డ్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డ్ రద్దయ్యే వరకు ఉద్యమం ఆగదని, అవసరమైతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని కమిటీ నాయకులు స్పష్టం చేశారు.

## పల్లెల అభివృద్ధినే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



మధిర ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మధిర, ఎర్రుపాలెం మండలాల్లో రూ.60 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్ల ప్రారంభోత్సవాలు మధిర/ఎర్రుపాలెం గ్రామాల అభివృద్ధినే లక్ష్యంగా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజల రాకపోకల ఇబ్బందులను శాశ్వతంగా తొలగించే లక్ష్యంతో, మధిర మరియు ఎర్రుపాలెం మండలాల్లో ఎంపీ లాడ్స్ నిధులు రూ.60 లక్షలతో నూతనంగా నిర్మించిన మొత్తం 14 సీసీ రోడ్లను ప్రారంభించారు. లిమధిర మండలం మాటూరు నుంచి ఆరంభమై ఎర్రుపాలెం రేమిడిచర్లలో ముగిసేమధిర మండలం మాటూరు గ్రామం నుండి ప్రారంభమైన ఈ పర్యటన, ఎర్రుపాలెం మండలంలోని రామన్నపాలెం, ఇనగాలి, తక్కెళ్లపాడు, బనిగండ్లపాడు, మీనవోలు, ఎర్రుపాలెం మండల కేంద్రం మరియు రేమిడిచర్ల గ్రామాల్లో కొనసాగింది. వివిధ గ్రామాల్లో సీసీ రోడ్ల ప్రారంభోత్సవాలకు ఎంపీ శ్రీకారం చుట్టారు. తక్కెళ్ళపాడు గ్రామంలో ఉమ్మడి రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి వైస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ..ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం, ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నానన్నారు. నేడు ప్రారంభించిన ఈ రోడ్లు గ్రామాల్లోని ప్రజల రాకపోకలకు ఇబ్బందులను తొలగిస్తాయని చెప్పారు. ఎంపీగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి తన పార్లమెంట్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ కోటా రాంబాబు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మాజీ మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ చైర్మన్ మదన్మోహన్ రెడ్డి,అంకిరెడ్డి, సర్పంచులు ముక్కరి రామకృష్ణారెడ్డి, కూరపాటి రమేష్, అప్పారావు, నండ్రు అశ్విని, బలుసుపాటి జయరావు, కొత్తపల్లి ప్రశాంత్, పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యాయవాది పై దాడికి నిరసనగా కోర్టు వీధుల బహిష్కరణ

ఎస్పీ నీ కలిసిన న్యాయవాదులు



నారాయణపేట జూలై 15.:న్యాయవాది ఉండేకొడ్ నీరజ్ పై దాడికి నిరసనగా బుధవారం నారాయణపేట జిల్లా కోర్టులో న్యాయవాదు లు కోర్టు విధులను బహిష్క రించారు. నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు, ఈ విషయంలో బాధితునికి సహకరించక నిర్లక్ష్యం వహించిన పోలీస్ అధికారులుసంబంధిత ఎస్సై సీఐలను సస్పెండ్ చేయాలని జిల్లా ఎస్పీని కలిసిన నారాయణపేట న్యాయవాదులు కోరారు.తన పట్టా భూమి పై సాగు చేసుకుంటున్న న్యాయవా ది నీరజ్ పై పక్క పట్టాదా రులు విచక్షణ రైతంగా లాఠీలతో కర్రలతో దాడి చేసి గాయపరిచిన వ్యక్తు లపై నామమాత్రపు కేసు వేసి వారి వైపే మద్దతు ఇస్తున్న సంబంధిత ఎస్ఐ సీఐలను సస్పెండ్ చేయాల ని న్యాయవాదిని తీవ్రంగా గాయపరిచి వారిపై హత్యాయత్నం చేసిన నిందితులపై బి ఎన్ ఎస్ హత్యాయత్నం కేసును చేయాలని నారాయణపేట న్యాయవాద సంఘం ఆధ్వర్యంలో దామోదర్ గౌడ్ అధ్యక్షతన తమ విధులను బహిష్కరించి కోర్టు నుండి ఎస్పీ ఆఫీసు వరకు పాదయాత్రగా బయ లుదేరి వారికి చట్టపరమైన చర్యల గురించి ఎస్పి కి వినతి పత్రాన్ని నారాయ ణపేట న్యాయవాదులు సమర్పించారు. ఈ విష యంలో బాధితునికి బాధిత న్యాయవాదికి పూర్తి న్యాయం జరిగే విధంగా ఎలాంటి పక్షపాతం లేకుండా నిర్ణయాలు ఉంటా యని నారాయణపేట న్యాయవాదులకు జిల్లా ఎస్పీ డాక్టర్ జి వినీత్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం న్యాయవాది రఘువీర్ యాదవ్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం చెన్నారెడ్డి కార్యదర్శి అమీరుద్దీన్, న్యాయవాదులు కురుమన్న గౌడ్ నరసింహులు యాదవ్ టి రామచంద్రయ్య, ప్రవీణ్ కుమార్ నామాజీ, వినోద్ ఆడెం శ్రీనివాస్, దత్తాత్రేయ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ విషయంలో న్యాయవాదికి పూర్తి న్యాయం చేసే వరకు నారాయణపేట తో సహా ఉమ్మడి పాలమూరు జిల్లా న్యాయవాద సంఘాలన్నీ మద్దతు తెలిపాలని నారాయణపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్ కోరినారు. ఈరోజు జిల్లా ఎస్పీ ఇచ్చిన హామీ మేరకు వారు తీసు కొనే తదుపరి చర్యలు అనంతరము న్యాయవాద సంఘాలు తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివచరణ్ రెడ్డిని వెంటనే బర్తరఫ్ చేయాలీ

బీసీ ఐక్యవేదిక రాష్ట్ర కోశాధికారి రంగప్ప



నారాయణపేట జూలై 15:అగ్రవర్ణ దురహంకారం తో దుర్భాషలాడిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి నీ బర్తరఫ్ చేసి వెంటనే అరెస్ట్ చేయాలని బీసీ ఐక్యవేదిక రాష్ట్ర కోశాధికారి రంగప్ప యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన నారాయణ పేట జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలు, 82 ఏళ్ల బీసీ యాదవ మహిళ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ పై రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి చేసిన అనుచిత, కుల అహంకా రపూరిత వ్యాఖ్యలను బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర శాఖ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఫ్లెక్సీలో తన తండ్రి ఫోటో లేదనే కారణంతో ఈశ్వరమ్మ యాదవ్ ని శివచరణ్ రెడ్డి దూషించడంపై మాట్లాడు తూ కుల అహంకారంతో మాట్లాడిన శివచరణ్ రెడ్డిని యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి నుంచి తక్షణమే బర్తరఫ్ చేయాలని, ప్రాథమిక సభ్యత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధిష్టానం స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరిం చారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా గౌరవించి బోర్డు సభ్యురా లిగా నియమిస్తే,దాన్ని ఓర్చుకోలేక ఒక వర్గం ఆధిపత్య ధోరణి ప్రదర్శి స్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ లకు పదవు లు వస్తే రెడ్డి నాయకులు ఎందుకు ఓర్చుకోలేక పోతున్నారు? కాంగ్రెస్ పార్టీ కేవలం రెడ్డిల పార్టీయా? బీసీలకు విలువ లేదా? బీసీ ఐక్యవేదిక రాష్ట్ర నాయకు లు ప్రశ్నించారు. శివచరణ్ రెడ్డి వెంటనే బహిరంగంగా ఈశ్వరమ్మ యాదవ్ కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## మాదకద్రవ్య రహిత భారతదేశ నిర్మాణానికి సమష్టి కృషే కీలకం..

చదువు, క్రీడల్లో రాణించడం ద్వారా మంచి భవిష్యత్ సీబీసీ నిర్వహించిన 'నషా ముక్త్ భారత్ అభియాన్' అవగాహన కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ జి.రమేష్ పిలుపు..

యువత, విద్యార్థుల భాగస్వామ్యంతో డ్రగ్ ఫ్రీ తెలంగాణ : తెలంగాణ ఈగల్ ఫోర్స్ డీఎస్పీ శంకర్ యాదవ్




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి..మాదకద్రవ్య రహిత సమాజ స్థాపనకు ప్రభుత్వం, విద్యాసంస్థలు, సమాజం, పౌరులు సమన్వయంతో ముందుకు సాగాలని నల్గొండ జిల్లా అదనపు ఎస్పీ జి.రమేష్ పిలుపునిచ్చారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ పరిధిలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) బుధవారం నిర్వహించిన 'నషా ముక్త్ భారత్ అభియాన్' సమగ్ర అవగాహన కార్యక్రమంలో అదనపు ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు, యువత చదువుతోపాటు క్రీడలు, ఇతర ఆసక్తి ఉన్న అంశాలలో రాణించడానికి కృషి చేయాలని సూచించారు. చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రుల ఆశలు, ఆశయాలను దృష్టిలో పెట్టుకొని కష్టపడి చదవాలని కోరారు. వివిధ రంగాలలో ఉన్నతస్థానాలకు ఎదిగిన వారిని స్ఫూర్తిగా తీసుకొని ఆ దిశగా అడుగులు వేయాలని చెప్పారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ఆరోగ్యకరమైన, సురక్షితమైన, మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించాలనే ప్రభుత్వ సంకల్పాన్ని ప్రతిబింబిస్తోందని అన్నారు. అవగాహన, నివారణ, సరైన నిర్ణయాలు తీసుకోవడమే డ్రగ్స్ మహమ్మారిని ఎదుర్కొనేందుకు అత్యంత ప్రభావవంతమైన మార్గాలని ఆయన పేర్కొన్నారు. వ్యసనంతో పోరాడుతున్న వారికి అండగా నిలిచి, వారు గౌరవప్రదంగా తిరిగి సమాజంలో కలిసిపోయేలా సహాయం చేయాల్సిన ప్రాధాన్యతను ఆయన గుర్తుచేశారు. మాదకద్రవ్యాల మహమ్మారిని అంతమొందించడానికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, సమష్టి కృషితోనే ఈ పోరాటంలో విజయం సాధించగలమని ఆయన స్పష్టం చేశారు. సీబీసీ సహాయ సంచాలకులు జి.కోటేశ్వర్‌రావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ ఈగల్ పోర్స్ డీఎస్పీ శంకర్ యాదవ్ ప్రత్యేక అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ పోలీసులు డ్రగ్స్ కట్టడికి తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ.. నిరంతర నిఘాతో పాటు టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ 1908 ద్వారా ప్రజలు అందిస్తున్న సమాచారం రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ నెట్‌వర్క్‌లను గుర్తించడానికి, వాటిని నిర్మూలించడానికి ఎంతగానో దోహదపడుతోందని తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా దేశ యువతకు పెద్ద ముప్పుగా మారిందని, నిందితులు ముఖ్యంగా విద్యార్థులను, విద్యాసంస్థలను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ బారిన పడకుండా ఉండేందుకు విద్యార్థులలో, ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. నషా ముక్త్ భారత్ అభియాన్ మూడు ముఖ్యమైన స్తంభాలపై ఆధారపడి పనిచేస్తుందని డీఎస్పీ వివరించారు. డ్రగ్స్ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవడం, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం, వ్యసనపరులకు విముక్తి కలిగించి పునరావాసం కల్పించడం ఇందులో ప్రధానమైనవని పేర్కొన్నారు. మాదకద్రవ్య రహిత భారత స్వప్నాన్ని సాకారం చేసేందుకు పౌరులంతా అప్రమత్తంగా ఉంటూ, డ్రగ్స్ వ్యతిరేక చర్యలకు చురుగ్గా మద్దతు ఇవ్వాలని కోరారు. విద్యార్థులు తెలంగాణ ఈగల్ ఫోర్స్ లో వాలంటీర్లుగా చేరాలని కోరారు. మైభారత్ (నెహ్రూ యువ కేంద్రం) జిల్లా యువజన అధికారి ఎం.గౌతం రెడ్డి మాట్లాడుతూ.. ఆన్‌లైన్, సైబర్ నేరాలతో పాటు డ్రగ్స్ వ్యసనం నేడు యువతకు, కుటుంబాలకు, దేశ భవిష్యత్తుకు పెద్ద సవాలుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, బలమైన వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని, తోటివారిలో కూడా అవగాహన పెంచాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశా ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డ్రగ్స్ వ్యతిరేక ప్రచారంలో అందరూ చురుగ్గా పాల్గొని, ఇక్కడ తెలుసుకున్న విషయాలను తమ కుటుంబాలకు, సమాజానికి చేరవేయాలని కోరారు. తద్వారా నషా ముక్త్ భారత్ నిర్మాణ సమష్టి కృషిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాలిటెక్నిక్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు అదనపు ఎస్పీ చేతుల మీదుగా సర్టిఫకెట్‌తోపాటు ప్రైజ్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో పోలీసు కళాజాత బృందంతోపాటు యక్షగానం బృందం ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశా బోధన సిబ్బంది విద్యాసాగర్, అజయ్, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చెత్తకుప్పల్లో కాదు.. 'ఊయల'లో ఉంచండి

కలెక్టర్ ప్రియాంక



నారాయణపేట జూలై 15:అనివార్య పరిస్థితుల్లో నవజాత శిశువులను రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, చెత్తకుప్పలు వంటి ప్రాంతా ల్లో వదిలివేయకుండా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన లిలి'ఊయల' లిలిలో సురక్షితంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక ప్రజలకు విజ్ఞప్తి చేశారు.నారాయణపేట ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన ఊయల శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూవదిలివేయబడిన శిశువుల ప్రాణాలను కాపాడి వారికి భద్రమైన సంరక్షణ కల్పించడమే ఈ కేంద్రం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఒకవైపు కొంత మంది నవజాత శిశువు లను అనాథలుగా వదిలి వేస్తుండగా, మరోవైపు సంతానం లేని దంపతులు సి ఏ ఆర్.డి.నిబంధనల ప్రకారం చట్టబద్ధ దత్తత కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఈ రెండు అంశాలను దృష్టిలో ఉంచుకుని శిశువును పెంచుకునే అవకాశం లేని తల్లిదండ్రులు ఎలాంటి భయం, సంకోచం లేకుండా 'ఊయల'లో వదిలి వెళ్లాలని సూచించారు.ఊయలలో ఉంచిన శిశువులను మహిళా, శిశు సంక్షేమ శాఖ పూర్తి బాధ్య తతో సంరక్షించి, అమల్లో ఉన్న చట్టాలు, నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకుని అర్హులైన దత్తత తల్లిదండ్రులకు చట్టబద్ధంగా దత్తత ఇచ్చే ప్రక్రియను నిర్వహిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్య క్రమం ద్వారా నవజాత శిశువుల ప్రాణాలను కాపాడడంతో పాటు వారికి మంచి భవిష్యత్తు కల్పించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో మెడికల్ కాలేజీ సూపర్‌ఇంటెండెంట్ సంపత్ కుమార్ సింగ్, డిప్యూటీ సూపరింటెం డెంట్ డాక్టర్ ఆదిత్య, డిఎంహెచ్వో జయచంద్ర మోహన్, డిసిపిఓ కరిష్మా, ప్రొఫెసర్లు సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమానికి విశేష స్పందన

ప్రజల సమస్యలను నేరుగా విని త్వరి తగతిన పరిష్కరిస్తా మని ఎస్పీ హామీ




నారాయణపేట జూలై 15:నారాయణపేట జిల్లా ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆధ్వర్యంలో నిర్వహించిన "డయల్ యువర్ ఎస్పీ" కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి మొత్తం 25 ఫోన్ కాల్స్ అందినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. బుధవారం ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా లోని వివిధ ప్రాంతాలకు చెందిన బాధితులు, ఫిర్యాదుదారులు నేరుగా జిల్లా ఎస్పీకి ఫోన్ చేసి తమ సమస్యలను వివరించారు.ప్రజలు ప్రధానంగా గ్రామాల్లో గుడుంబా తయారీ, విక్రయాలను అరికట్టడం, బెల్ట్ షాపులను మూసి వేయడం, భూ తగాదాలు, ట్రాఫిక్ సమస్యలు, అక్రమ మద్యం విక్రయాలు, పాన్ షాపుల్లో గుట్కాల విక్రయాలు, రాత్రి వేళల్లో మద్యం సేవించి గొడవలు చేయడం, ఎస్ఐ ఫిర్యాదు స్వీకరించలేదనే ఆరోపణ లు, కానిస్టేబుల్ భూ వివాదాల్లో జోక్యం చేసుకో వడం, పెండింగ్ దొంగత నాల కేసుల దర్యాప్తు, ఓపెన్ డ్రింకింగ్, రాత్రి పెట్రోలింగ్ పెంచడం, చీటింగ్ కేసులు వంటి అంశాలపై ఫిర్యాదులు చేశారు.అలాగే మరికల్ మండలం తిలేరు గేట్ వద్ద ప్రజల భద్రత కోసం బ్యారి కేడ్లు ఏర్పాటు చేయాలని, రేడియం స్టిక్కర్లు అమర్చా లని విజ్ఞప్తి చేశారు. నారా యణపేట పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్, యాద్గిరి రోడ్, సరాఫ్ బజార్ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు.ఉట్కూర్ లో కొంతమంది రౌడీ షీటర్లు, కమ్యూనల్ షీటర్ల జాబితాలో ప్రమే యం లేని అమాయకుల పేర్లు ఉన్నాయనే ఫిర్యా దుపై స్పందించిన జిల్లా ఎస్పీ, సమగ్ర విచారణ నిర్వహించి అర్హులైన వారి పేర్లను జాబితా నుంచి తొలగించే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.మక్తల్‌లో కారు మిస్సింగ్ కేసు, వెండి ఆభరణాల చోరీ కేసు, మద్దూరులో బెల్ట్ షాపులు, ఓపెన్ డ్రింకింగ్, గొర్రెల చోరీ కేసులు, భూ వివాదాలకు సంబంధించిన పలు ఫిర్యాదులు కూడా అందా యి. ఈ సందర్భంగా ఒక వ్యక్తి ఫోన్ ద్వారా స్పంది స్తూ, "డయల్ యువర్ ఎస్పీ" కార్యక్రమం ఎంతో ఉపయోగకరమైందని, ఇలాంటి ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమాలను నిర్వహిస్తున్న జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కు జిల్లా ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడు తూప్రజల నుండి వచ్చిన ప్రతి ఫిర్యాదును స్వయం గా నమోదు చేసి సంబం ధిత పోలీస్ అధికారులకు వెంటనే పంపించామని తెలిపారు. ప్రతి సమస్యను నిష్పక్షపాతంగా విచారించి త్వరితగతిన పరిష్కరించే లా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించి నట్లు చెప్పారు.ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలిచి న్యాయం చేసేందుకు కట్టుబడి ఉందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఎలాంటి సమస్య ఉన్నా ప్రజలు నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించా రు.ఇలాంటి "డయల్ యువర్ఎస్పీ" కార్యక్ర మాలను తరచుగా నిర్వ హించి ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడమే లక్ష్యమని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్య లను నేరుగా పోలీస్ ఉన్న తాధికారుల దృష్టికి తీసుకు రావాలని ఆయన ఆకాంక్షిం చారు.

## దుబ్బాకలో సంచలన చోరీ కేసు ఛేదన..ం

### 63 కేసుల నిందితుడు అరెస్ట్

### 80 తులాల బంగారం, 5.5 కేజీల వెండి స్వాధీనం

400--500 సీసీటీవీ కెమెరాల పరిశీలనతో నిందితుడి జాడ

ఆరు ప్రత్యేక బృందాల కృషితో కేసు ఛేదించిన దుబ్బాక పోలీసులు



దుబ్బాక, జూలై 15: దుబ్బాక పట్టణంలో ఇటీవల సంచలనం సృష్టించిన భారీ చోరీ కేసును పోలీసులు విజయవంతంగా ఛేదించారు. సీపీ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన ఆరు ప్రత్యేక బృందాలు సుమారు 400--500 సీసీటీవీ కెమెరాల ఫుటేజీని పరిశీలించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నాయి.చింత రాజ్‌కుమార్ కుటుంబం తీర్థయాత్రకు వెళ్లిన సమయంలో జూన్ 28 అర్ధరాత్రి ఇంట్లోకి చొరబడి 80 తులాల బంగారం, 5.5 కిలోల వెండి, నగదు, రోల్డ్ గోల్డ్ ఆభరణాలు దొంగిలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై నమోదైన కేసును దర్యాప్తు చేసిన పోలీసులు నిందితుడు చిక్కుడు కృష్ణ అలియాస్ వెంగాలి బిక్షపతి (37) ను దుబ్బాకలో అదుపులోకి తీసుకుని, దొంగిలించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం నిందితుడిపై ఇప్పటికే సిద్ధిపేట, మెదక్, సంగారెడ్డి, కామారెడ్డి, సిరిసిల్ల, కరీంనగర్, మేడ్చల్ జిల్లాల్లో మొత్తం 63 చోరీ కేసులు నమోదయ్యాయి. గతంలో బాన్సువాడ చోరీ కేసులో జైలుకు వెళ్లిన సమయంలో పరిచయమైన జైలు వార్డర్ గోపాల్ పాత్రపై కూడా విచారణ కొనసాగుతున్నట్లు వెల్లడించారు.ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన ఏసీపీలు, సీఐలు, ఎస్ఐలు, సీసీఎస్ బృందం, సిద్ధిపేట డివిజన్ క్రైమ్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ అభినందించారు.ప్రజలు ఇళ్ల వద్ద తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఎక్కువ రోజులు ఇంటికి తాళం వేసి వెళ్లే సందర్భంలో సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్-100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## మెట్ట పంటలు సాగు చేసే రైతులకు ఎకరాకు రూ.8 వేల ప్రోత్సాహకం ఇవ్వాలి.

జిల్లా కలెక్టర్‌కు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వినతి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం నమోదవుతున్న నేపథ్యంలో వరికి బదులుగా ప్రత్యామ్నాయ మెట్ట పంటలు సాగు చేసే రైతులకు ఎకరాకు రూ.8 వేల ప్రోత్సాహకాన్ని అందించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గురిజ రామచంద్రయ్య డిమాండ్ చేశారు.ఈ మేరకు రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్ కు బుధవారం వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆశించిన మేర వర్షాలు కురవకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని అన్నారు. పడిన కొద్దిపాటి వర్షాలకు రైతులు పత్తి విత్తనాలు విత్తగా, దాదాపు 30 శాతం విత్తనాలు మొలకెత్తలేదని పేర్కొన్నారు.నకిలీ విత్తనాల సమస్యతో పలుచోట్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.రాష్ట్రంలోని 17 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైందని, వరికి ప్రత్యామ్నాయంగా మెట్ట పంటలు సాగు చేయాలంటే అవసరమైన విత్తనాలు రైతులకు సకాలంలో అందుబాటులో ఉంచాలని కోరారు.భూసారాన్ని పెంపొందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు రైతులకు సాంకేతిక సలహాలు అందించాలని సూచించారు.మెట్ట పంటలన్నింటికీ కనీస మద్దతు ధరను గ్యారెంటీగా అమలు చేయాలని, అవసరమైతే మార్కెట్ జోక్యం నిధులను కేటాయించి రైతులకు గిట్టుబాటు ధరలు అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.భవిష్యత్తులో పంటల మార్పిడి విధానాన్ని రైతులు ధైర్యంగా అమలు చేయాలంటే వరికి బదులుగా మెట్ట పంటలు సాగు చేసే రైతులకు ఎకరాకు రూ.8 వేల ప్రోత్సాహకం ప్రకటించాలని, రైతు అనుకూల నిర్ణయాలు వెంటనే తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మొహినోద్దిన్ ,గౌరవ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు,గీతాపనివారల సంఘం జిల్లా అధ్యక్షులు పబ్బు వీరస్వామి,రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శులు బండమీది వెంకన్న బిళ్ళ కనకయ్య, బొడ్డు వెంకన్న, మందుల పాండు,యూసుఫ్, లెనిన్ తదితరులు ఉన్నారు.

## అత్యాధునిక వ్యాస్కులర్ సర్జరీ తో యువతీకి కొత్త జీవితాన్ని ప్రసాదించిన మలక్ పేట యశోద ఆసుపత్రి వైద్యులు

- మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో మీడియా సమావేశం




మహబూబ్ నగర్ జూలై 15 మలక్‌పేట్‌లోని యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అధునాతన వాస్కులర్ సర్జరీ ద్వారా ఆర్టెరియోవీనస్ మాల్‌ఫార్మేషన్‌ను విజయవంతంగా తొలగించారు. ఈ విషయమై యశోద మలక్ పేట ఆసుపత్రి వేస్కులర్ సర్జన్ డాక్టర్ రంజిత్ కుమార్ మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలులో ఆర్టెరియోవీనస్ నొప్పి లేదా వాపును తరచుగా కండరాల బెణుకుగా లేదా సాధారణ ఆర్థోపెడిక్ సమస్యగా పొరపాటు పడతారు. అయితే, కొంతమంది రోగులలో, ఈ లక్షణాలు మాల్‌ఫార్మేషన్ (ఏవీఎం) అని పిలువబడే ఒక అరుదైన పుట్టుకతో వచ్చే రక్తనాళాల అసాధారణతను సూచించవచ్చు. ఈ పరిస్థితిలో, సాధారణ కేశనాళికలు లేకుండా ధమనులు మరియు సిరలు అసాధారణంగా అనుసంధానించబడతాయి. దీనివల్ల అధిక రక్త ప్రవాహం, క్రమంగా పెరిగే వాపు, నిరంతర నొప్పి, కణజాల నష్టం కలుగుతాయి. చికిత్స చేయకుండా వదిలేస్తే, రక్తస్రావం, పుండ్లు పడటం మరియు క్రియాత్మక వైకల్యం వంటి తీవ్రమైన సమస్యలకు దారితీస్తుంది. దీర్ఘకాలిక సమస్యలను నివారించడంలో మరియు అవయవ పనితీరును కాపాడటంలో ముందస్తు నిర్ధారణ మరియు సకాలంలో చేసే వాస్కులర్ సర్జరీ కీలక పాత్ర పోషిస్తాయన్నారు.ఒక విశేషమైన కేసులో, ముఖ్యంగా నడిచేటప్పుడు ఎడమ తొడలో తీవ్రమవుతున్న నొప్పి మరియు వాపుతో బాధపడుతున్న మహబూబ్‌నగర్‌కు చెందిన 20 ఏళ్ల జె. శ్రీలతకు మలక్‌పేట్‌లోని యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిపుణులు విజయవంతంగా చికిత్స అందించారు. క్షుణ్ణమైన రక్తనాళాల మూల్యాంకనం, ప్రత్యేక శస్త్రచికిత్స నిర్వహణ అవసరమయ్యే అరుదైన రక్తనాళాల రుగ్మత అయిన 'లెఫ్ట్ థై ఆర్టెరియోవీనస్ మాల్‌ఫార్మేషన్' (ఏవీఎం)ను నిర్ధారించిందన్నారు.ఈ పరిస్థితి యొక్క సంక్లిష్టతను గుర్తించి, వాస్కులర్ మరియు ప్లాస్టిక్ సర్జరీ బృందాలు సంయుక్తంగా, చుట్టుపక్కల ఉన్న ఆరోగ్యకరమైన కణజాలాలను కాపాడుతూ, అసాధారణ రక్తనాళాల నెట్‌వర్క్‌ను పూర్తిగా తొలగించడానికి అధునాతన అవయవ-సంరక్షణ శస్త్రచికిత్సను ప్రణాళిక చేశాయన్నారు. అనంతరం డా. ఎం. వి. చంద్రమౌళి, కన్సల్టెంట్ ప్లాస్టిక్ సర్జన్, యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్‌పేట్ మాట్లాడుతూ"సంక్లిష్టమైన రక్తనాళ లోపాలను తొలగించిన తర్వాత, ఆరోగ్యకరమైన కణజాలాలను కాపాడటంలోనూ, మెరుగైన సౌందర్య మరియు క్రియాత్మక ఫలితాలను సాధించడంలోనూ ప్లాస్టిక్ సర్జికల్ పునర్నిర్మాణం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. కార్యక్రమంలో పిఆర్వోలు వాసు కిరణ్ రెడ్డి, రామాంజనేయులు గౌడ్ పాల్గొన్నారు.

## రైతులు నూతన సాంకేతిక పద్ధతులు పాటించాలి కలెక్టర్



నారాయణపేట జూలై 15:రైతులు నూతన సాంకేతిక పద్ధతులతో వ్యవసాయం చేసి అధిక దిగుబడులు సాధించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక తెలిపారు.కొస్గి మండలం మల్లారెడ్డిపల్లి రైతు వేదిక ముషిఫా లో జిల్లా కలెక్టర్ బుధవారం క్షేత్ర పర్యటన -- పంటల వైవిధ్యీకరణపై రైతులకు అవగాహన, "ప్రాజెక్ట్ కె-100"కు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సంద ర్భంగా రైతులు ఆధునిక పద్ధతుల్లో సాగు చేస్తున్న మల్చింగ్ విధానంలో వంకాయ, పచ్చిమిర్చి సాగు, స్టేకింగ్ విధానంలో టమాట సాగు, అలాగే పూల సాగు (ఫ్లోరికల్చర్) పొలాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.రైతులు అవలంబిస్తున్న ఆధునిక సాగు విధానాలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, పంటల నిర్వహణ తీరు పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. వినూత్న వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తూ అధిక దిగుబడులు సాధించే దిశగా ముందుకు సాగుతున్న రైతులను అభినందించి, ఇతర రైతులు కూడా ఇలాంటి ఆధునిక సాంకేతికతలను స్వీకరించాలని సూచించారు. అనంతరం ఎల్నినో పరిస్థితులలో ప్రత్యామ్నాయ పంటలు, కరువును తట్టుకునే రకాలు, స్వల్పకాలిక రకాలు సాగు చెయ్యాలని సూచించారు మరియు వర్షపు నీటిని ఆదా చేసుకోవడానికి ఫారం పాండ్స్ తవ్వుకోవాలని సూచించారు.అనంతరం నిర్వహించిన "ప్రాజెక్ట్ కె-100" ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నారాయణపేట సక్రియా నాయక్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, సంప్రదాయ పంటలతో పాటు ఉద్యాన పంటలు, కూరగాయలు, పూల సాగు వంటి పంటల వైవిధ్యీకరణ ద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చని వివరించారు.రైతుల ఆదాయాన్ని పెంచేందుకు, స్థిరమైన వ్యవసాయాభివృద్ధికి "ప్రాజెక్ట్ కె-100" ఎంతో దోహదపడుతుందని పేర్కొంటూ, ఈ ప్రాజెక్టు విజయవంతమైన అమలుకు జిల్లా యంత్రాంగం తరఫున పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఎల్ నినో దృష్టిలో పెట్టుకుని వేయాల్సిన పంటలపై అవగాహన కల్పించాలన్నారు. పంటల సాగు పై రైతులకు అవసరమైన డాక్యుమెంటేషన్ చేయాలన్నారు. తాను కూడా రైతు కుటుంబం నుండే వచ్చానని గతంలో పండే పంటలు నేడు పండించలేకపోతున్నారని అన్నారు.అలాగే ఈ కార్యక్రమంలో కూరగాయల విత్తనాలు, పత్తి విత్తనాలు రైతులకు అందచేశారు.ఈ కార్యక్రమంలో వార్ల విజయ్ కుమార్ గ్రంథాలయ చైర్మన్ రఘువర్ధన్ రెడ్డి ఏ డీ ఏ రామ కృష్ణ , తహసీల్దార్ శ్రీనివాసులు , ఎంపిడిఓ శ్రీధర్ , హార్టికల్చర్ అధికారి హర్ష వర్ధన్ రెడ్డి , కొస్గి డివిజన్ పరిధిలోని మండల వ్యవసాయ అధికారులు (ఎం ఏ ఓ లు) రేష్మ రెడ్డి , రమేష్ , ప్రవీణ్ కుమార్ , వ్యవసాయ విస్తరణ అధికారులు , ఉద్యాన శాఖ అధికారులు మరియు సిబ్బంది, వివిధ గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్స్, రైతు సోదరులు పాల్గొన్నారు.అలాగే కోస్గి, మద్దూర్, కొత్తపల్లి, గుండుమల్ మండలాలకు చెందిన సుమారు 120 మంది రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని పంటల వైవిధ్యీకరణ, ఆధునిక సాగు పద్ధతులు మరియు ప్రాజెక్ట్ కే 100 ద్వారా లభించే ప్రయోజనాలపై అవగాహన పొందారు.

## తిప్రాస్ పల్లి గ్రామంలో చట్టాలపై అవగాహన



నారాయణపేట జూలై 15:నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఉట్కూర్ మండలం తిప్రాస్ పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో వ్యవసాయ అవగాహన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మీపతి గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతు ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించాలని భూసార పరీక్షల వల్ల నేలలో ఏ పోషకాలు ఉన్నాయో తెలుసుకుని అదే ఎరువు వాడితే దిగుబడి పెరుగుతింది అని, ఖర్చు కూడా తగ్గుతుంది అని, ఎరువులు, విత్తనాలు కొనేటప్పుడు బిల్లు తీసుకోవాలి ఏమైనా సమస్య వస్తే బిల్లు ఆధారంగా ఫిర్యాదు చేయడానికి ఉపయోగపడుతుంది అని సూచించారు. ఈ సందర్భంగా నల్సా ఆధ్వర్యంలో అమలవుతున్న అన్ని పథకాల మీద అవగాహన కలిపించారు. బాలల న్యాయ సేవల పథకం, మానసిక వైకల్యాల న్యాయ పథకం, వృద్ధుల న్యాయ సహాయ పథకం, పేద పిల్లల విద్యా పథకం, మహిళల రక్షణ పథకం, ఖైదీల పునరావాస పథకం, వ్యసనాల నుండి విముక్తి పథకం, మహిళల అవగాహన పథకం, హక్కులు-విధుల అవగాహన, బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ, పోక్సో చట్టం గురించి, 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ ,డ్రగ్స్ తీసుకోవడం వల్ల జరిగే అనర్థాల మరియు పలు చట్టాల మీద అవగహన కలిపించారు. ఉచిత న్యాయ సహాయం కోసం 15100 గురించి వివరించారు. ఈ శిబిరంలో ఏ.ఈ.ఓ ప్రశాంతి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహాధర్నాకు తరలిన సిపిఎం నాయకులు



నారాయణపేట జూలై 15:మాగనూరు మండలం నుండి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో హైదరాబా దులో ఇందిరాపార్క్ దగ్గర జరిగే నిరుద్యోగ మహా ధర్నాకు తరలి వెళ్లారు . కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ మక్తల్ ఏరియా కార్యదర్శి పుంజనూర్ ఆంజనేయులు మాట్లాడుతూ నిరుద్యోగు లకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జాబ్ క్యాలెండర్ యూత్ డిక్లరేషన్ విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి నెలకు 5000 రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి 12 సంవత్సరాలు అవుతూన్నా దాదాపుగా 12 కోట్ల ఉద్యోగాలు దేశవ్యాప్తంగా ఇవ్వాల్సిన అవసరం ఉన్న లక్ష ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు ,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మేము అధికారంలోకి వస్తే నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తాం జాబు క్యాలెండర్, నిరుద్యోగ భృతి ప్రతి సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నేటికీ మూడుసంవత్సరాలగడిచిన ఉద్యోగాలు ఇవ్వని పరిస్థితి ఉందని తక్షణమే వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు భరత్ కుమార్,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే.నరసింహ,సాకేత్ రాజేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు నయీమ్,అమ్రేష్,మారెప్ప, తదితరులు పాల్గొన్నారు.

## పేట జిల్లాను కరవు ప్రాంతంగా ప్రకటించాలి టి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్



నారాయణపేట జూలై 15:ఎల్నీనో కారణంగా వర్షాలు కురియక నారాయణపేట జిల్లాలో పంటలు ఎండిపోయాయని రైతులను ఆదుకోవడం కోసం జిల్లాను కరవు ప్రాంతంగా ప్రకటించాలనీ టి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు గావినోళ్ల శ్రీనివాస్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం బాపన్‌పల్లి గ్రామంలో ఎండిపోయిన పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో తగినంత వర్షపాతం లేకపోవడంతో పంటలు పూర్తిగా ఎండిపోయి రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతులు పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు చేతికిరాక తీవ్ర నిరాశలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే నారాయణపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి, జిల్లా వ్యాప్తంగా పంట నష్టాన్ని శాస్త్రీయంగా అంచనా వ...

## వీరన్నపల్లిలో గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన

రూ.20 లక్షలతో నూతన భవనం నిర్మాణం -- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు, జులై 15 రంగారెడ్డి జిల్లాతలకొండపల్లి మండలం వీరన్నపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ భవన నిర్మాణం కోసం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుంచి రూ.5 లక్షలు, హెచ్ఎండిఏ నిధుల నుంచి రూ.15 లక్షలు, మొత్తం రూ.20 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గ్రామపంచాయతీ భవనం నిర్మాణంతో ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామ్ లక్ష్మణ్, ఉపసర్పంచ్ రాఘవేందర్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి రఘురాములు, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, కర్తాల్ సర్పంచ్ బిక్షపతి, మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, శ్రీశైలం, రాజు, మాజీ ఎంపీటీసీ రమేష్, ఉపసర్పంచ్ యాదిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, కాంగ్రెస్ నాయకులు రేణు రెడ్డి, డేవిడ్, తిరుపతయ్య, నరసింహారెడ్డి, రాజేందర్ నాయక్తో పాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సర్ దరఖాస్తు ఫారం అందజేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం/మంచాల జులై 15ఆరుట్ల గ్రామంలో కేంద్ర రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన ఓటర్ సవరణ, ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి తెలియజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.దరఖాస్తు ఫారం ఇవ్వని ఓటర్లు గ్రామపంచాయతీ ఆవరణంలో ఇవ్వవలసిందిగా కోరారు, రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన మార్గదర్శకాలు పాటిస్తూ అధికారులు ప్రజలకు వివరించి వారి వద్ద నుంచి ఎస్ ఐ ఆర్ అప్లికేషన్ ఫారం ను తీసుకోవాలని, దివ్యాంగులకు చెందిన ఎస్ ఐ ఆర్ ఫారంలను బిఎల్వోలు నేరుగా ఇంటి వద్దకు వెళ్లి స్వీకరించండి అని సలహా ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రాజు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ ఏ యాదయ్య,మాజీ ఎంపిటిసి ఎల్ శ్రీకాంత్, నాయకులు గుడ్డిమల్ల చంద్రయ్య, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు బి కృష్ణ, కె బాబు, కె బుగ్గ రాములు, సిహెచ్ శ్రీశైలం, సిహెచ్ శేఖర్, చీమర్ల క్రాంతి కుమార్, ఎం.డి అష్రాఫ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రమణమూర్తిపై దాడిని ఖండించిన జై భారత్ ఎస్సీ పోరాట వేదిక.

- నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్.
- జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్.



/బంట్వారం: విజయ విహారం రమణమూర్తిపై జరిగిన దాడిని జై భారత్ ఎస్సీ పోరాట వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్ తీవ్రంగా ఖండించారు. వాస్తవాలను నిర్భయంగా మాట్లాడే వ్యక్తులపై మతోన్మాద దాడులు జరగడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఆయన పేర్కొన్నారు. భిన్నాభిప్రాయాలను హింసతో అణచివేయాలని ప్రయత్నించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని, ప్రతి పౌరుడికి తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తీకరించే హక్కు ఉందని అన్నారు. ఆ హక్కును కాలరాసే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. దాడికి పాల్పడిన నిందితులను వెంటనే గుర్తించి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను డిమాండ్ చేశారు. అలాగే భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని కోరారు. వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చే వ్యక్తులకు ప్రభుత్వం తగిన భద్రత కల్పించాలని, దాడికి గురైన విజయ విహారం రమణమూర్తికి పూర్తి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సంపత్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి: బీఆర్ఎస్ నాయకుల డిమాండ్

రూ.33 కోట్ల బిల్లులు విడుదల చేయకపోతే లబ్ధిదారులతో కలిసి నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరిక



సిద్దిపేట, జూలై 15:ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను నమ్మి ఇళ్ల నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులకు ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని బీఆర్ఎస్ నాయకులు పాల సాయిరాం, ఎడ్ల సోమిరెడ్డి, కోల రమేష్, సారయ్య, పాపయ్య, మోహిజ్ డిమాండ్ చేశారు. సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అవసరాలను, ఆశలను రాజకీయాలకు ఉపయోగించుకుంటోందని ఆరోపించారు. జిల్లాలో 11,834 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, 2,076 మంది ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నప్పటికీ బిల్లులు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్లపై ఎన్నో హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లబ్ధిదారుల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఫైనల్ బిల్లులు విడుదల కాకముందే స్థానిక కాంగ్రెస్ నాయకులు గృహప్రవేశాలు నిర్వహించడం సరికాదని, ముందుగా పెండింగ్ బిల్లులు విడుదల చేసి "బిల్లుల మంజూరు పండుగ" జరుపుకోవాలని సూచించారు.ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న రూ.33 కోట్ల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, చిన్నచిన్న సాంకేతిక కారణాలు చూపి బిల్లులు నిలిపివేయడం పేదల పట్ల అన్యాయమని అన్నారు. అలాగే గత ప్రభుత్వ హయాంలో గృహలక్ష్మి పథకం కింద ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకూ బకాయి బిల్లులు చెల్లించాలని కోరారు.స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రచార ప్రకటనలు మానుకుని గ్రామాల్లో పర్యటిస్తే లబ్ధిదారుల ఇబ్బందులు అర్థమవుతాయని పేర్కొన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి, హౌసింగ్ మంత్రి వెంటనే జోక్యం చేసుకుని అందరికీ బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయకపోతే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి త్వరలోనే నిరాహార దీక్ష చేపడతామని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు.

## బజాజ్ ఎలక్ట్రానిక్స్‌లో సోనీ నూతన టీవీ బ్రావియా ట్రూ ఆర్‌జీబీ టీవీ శ్రేణి ఆవిష్కరణ




కుత్బుల్లాపూర్ జులై 15 ,)సోనీ ఇండియా, బజాజ్ ఎలక్ట్రానిక్స్ భాగస్వామ్యంతో తన అత్యాధునిక బ్రావియా ట్రూ ఆర్‌జీబీ టీవీ శ్రేణిని హైదరాబాద్‌లోని బజాజ్ ఎలక్ట్రానిక్స్, పంజాగుట్ట షోరూమ్‌లో ఘనంగాఆవిష్కరించింది.ఈకార్యక్రమంలో ప్రముఖ తెలుగు సినీ నటి ఈషా రెబ్బా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ ఆవిష్కరణ ద్వారా అత్యాధునిక టెలివిజన్సాంకేతికతనువినియోగదారులకు అందించాలనే సోనీ ఇండియా నిబద్ధత మరోసారి ప్రతిఫలించింది.ఈ కార్యక్రమంలో సోనీ ఇండియా హైదరాబాద్ జనరల్ మేనేజర్ ద బ్రాంచ్ హెడ్ శ్రీ సంతోష్, సోనీ ఇండియా రిటైల్ బిజినెస్ ట్రైనింగ్ ద ట్రేడ్ మార్కెటింగ్ హెడ్ శ్రీ సువరూప్ ముఖర్జీ, సోనీ ఇండియా నేషనల్ హెడ్ -- ట్రైనింగ్ శ్రీమతి వినీతా చౌదరి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా సోనీ యొక్క విప్లవాత్మక ట్రూ ఆర్‌జీబీ టెక్నాలజీ ప్రత్యక్ష ప్రదర్శన నిలిచింది. ఈ సాంకేతికత ద్వారా రంగులను అత్యంత సహజంగా, కచ్చితత్వంతో పునరుత్పత్తి చేయడంతో పాటు, కంటెంట్ సృష్టికర్త ఉద్దేశించిన అసలు దృశ్య అనుభూతిని ప్రేక్షకులకు అందించేలా రూపొందించారు. ఈ సందర్భంగా హాజరైన వారు అద్భుతమైన రంగుల స్పష్టత, మెరుగైన కాంట్రాస్ట్, అత్యున్నత చిత్ర నాణ్యతను ప్రత్యక్షంగా వీక్షించి ప్రశంసించారు.

## హుస్నాబాద్ లో శాతవాహన ఇంజనీరింగ్ విద్యార్థులకు తాత్కాలిక వసతి:కలెక్టర్

శాశ్వత భవనం పూర్తయ్యే వరకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు



సిద్దిపేట, జూలై 15: హుస్నాబాద్ శాతవాహన ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు శాశ్వత భవనం పూర్తయ్యే వరకు తాత్కాలిక వసతి గృహాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు.బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాల, టిటిసి భవనం, షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత విద్యా సంవత్సరంలో కౌన్సెలింగ్ ద్వారా కొత్తగా చేరే విద్యార్థులతో పాటు రెండో సంవత్సరం విద్యార్థులకు కూడా తాత్కాలిక వసతి కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల ప్రాంగణంలోని రెండు గదులను విద్యార్థినుల వసతికి సిద్ధం చేస్తున్నామని, టిటిసి భవనంలో ఇప్పటికే బాలుర వసతి ఏర్పాటు చేశామని చెప్పారు. కొత్తగా చేరే విద్యార్థులకు అవసరమైన పడకలు, ఇతర సౌకర్యాలు కూడా కల్పిస్తామని పేర్కొన్నారు.షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహంలో ఉంటున్న ఇంజనీరింగ్ విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నామని తెలిపారు. శాశ్వత ఇంజనీరింగ్ కళాశాల భవనం నిర్మాణం పూర్తయ్యే వరకు వసతి, మరుగుదొడ్లు, భోజనం తదితర అన్ని సౌకర్యాలను శాతవాహన ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంతో సమన్వయం చేసుకుని అందిస్తామని స్పష్టం చేశారు.ఈ పరిశీలనలో ఆర్డీఓ రామ్మూర్తి, తహసీల్దార్, శాతవాహన ఇంజనీరింగ్ కళాశాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బండారి మారుతిపై జారీ చేసిన పీడీ ఉత్తర్వులకు రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం

పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి జులై 15 పివెన్షన్ ఆఫ్ బ్లాక్ మార్కెటింగ్ అండ్ మెయింటెనెన్స్ ఆఫ్ సప్లై ఆఫ్ ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్--1980 ప్రకారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బండారి మారుతి (తండ్రి: మల్లయ్య) పై జారీ చేసిన నిరోధాత్మక నిర్బంధ (పీడీ) ఉత్తర్వులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.ఈ మేరకు సాధారణ పరిపాలన (ప్రత్యేక శాంతిభద్రతలు) శాఖ జి.ఓ.ఆర్.టి. నెం.1013, తేదీ: 13-07-2026 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది.రామగుండం పోలీస్ కమిషనర్ 06-07-2026న జారీ చేసిన పీడీ ఉత్తర్వులను చట్టబద్ధంగా పరిశీలించిన అనంతరం ప్రభుత్వం వాటికి అధికారికంగా ఆమోదం తెలిపింది. దీంతో బండారి మారుతిపై అమలులో ఉన్న నిరోధాత్మక నిర్బంధ ఉత్తర్వులు కొనసాగనున్నాయని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిజమైన లబ్ధిదారులకు,పేద ప్రజలకు చేరేలా చూడడం,ప్రజల ప్రయోజనాలను పరిరక్షించడం, ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడడం పోలీస్ శాఖ బాధ్యత అని అన్నారు.ప్రభుత్వ విధానాలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ వనరులను అక్రమంగా మళ్లించడం, నిత్యావసర వస్తువులను బ్లాక్ మార్కెటింగ్ చేయడం, ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించడం, ప్రజలను ఇబ్బందులకు గురిచేసే ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలనైనా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా అక్రమ కార్యకలాపాల్లో ప్రమేయం ఉన్న వారందరినీ గుర్తించి, చట్ట పరిధిలో అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పీడీ చట్టాన్ని కూడా అమలు చేస్తామని తెలిపారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాల అక్రమాలపై కఠిన చర్యల్లో భాగంగా ఇప్పటికే పీడీ చట్టాన్ని అమలు చేశామనిపేర్కొన్నారు.ప్రభుత్వ విధానాలకు విరుద్ధంగా వ్యవహరించి పేద ప్రజల హక్కులకు భంగం కలిగించే, ప్రజల సంక్షేమాన్ని దెబ్బతీసే,ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే,అక్రమ లాభాల కోసం చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, ముఠాలు, వ్యాపారులు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు నిరంతరం కొనసాగుతాయని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ బి.రామాంజనేయులు పదోన్నతి పొంది బదిలీపై వెళుతున్న బ్యాంక్ మేనేజర్



ఏలూరు జిల్లా ,తడికలపూడి ,జులై 15 )ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ బి.రామాంజనేయులు పదోన్నతి పొంది బదిలీపై ఏపీజీబీ హెడ్ఆఫీస్ కి వెళుతున్న సందర్భంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు మేనేజర్ గా ఉన్న కాలంలో ఆయన బ్యాంకు అభివృద్ధికి , బ్యాంక్ టర్నోవర్ పెంచటానికి, అర్హులైన వారికి అన్ని రకాల లోన్స్ ఇవ్వటానికి, బ్యాంకు ఖాతాదారులకు అన్ని రకాల సేవలందించినందుకు శాలువతో సత్కారం చేసి సెండ్ ఆఫ్ కార్యక్రమంలో కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మానవతా అధ్యక్షులు మిరియాల చంద్రశేఖర్, చైర్మన్ గంగాధర్ ప్రసాద్, కన్వీనర్ వంగపాడు శ్రీనివాస్ రావు, ఆత్మీయ కమిటీ చైర్మన్ పావులూరు గాంధీ, సెక్రటరీ వాడవల్లి శివ, కార్యవర్గ సభ్యులు మోటేపల్లి శ్రీను, గ్రామ పెద్దలు తుతా సురేష్ ,గంగుల కడియాలు , ఆనంద్, బ్యాంక్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## "కౌతాళం ప్రభుత్వ పశువుల ఆసుపత్రికి రెగ్యులర్ డాక్టర్ వచ్చేది ఎప్పుడు పశుపాలకుల అవస్థలు!" తీరేది ఎప్పుడు

వైద్యుడి కోసం ఎదురుచూపులు.. ప్రైవేట్ వైద్యం వైపు రైతుల పరుగులు



కౌతాళ మండలం ప్రతినిధి జూలై 15 )కర్నూలు జిల్లా కౌతాళం మండలంలోని ప్రభుత్వ పశువుల ఆసుపత్రిలో కౌతాలానికి అసలు వారా లేదు రెగ్యులర్ డాక్టర్లు లేదు నానా కూడా కౌతాళం గ్రామానికి లేరు పశు వైద్యులు అందుబాటులో లేకపోవడంతో మండలంలోని పశుపాలకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర పరిస్థితుల్లో అనారోగ్యానికి గురైన పశువులకు సకాలంలో చికిత్స అందక రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం పశుసంవర్ధక రంగాన్ని అభివృద్ధి చేయాలని ప్రకటిస్తున్నప్పటికీ, కౌతాళం వంటి గ్రామీణ ప్రాంతాల్లో పశువైద్య సేవలు సరిగా అందడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో రైతులు ప్రైవేట్ వైద్యులను ఆశ్రయించి వేల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోందని వాపోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కూడా పశువైద్యుల కొరతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మండలంలో పాలు ఇచ్చే ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ ప్రభుత్వ ఆసుపత్రి పూర్తి స్థాయిలో పనిచేయకపోవడం వల్ల అత్యవసర సమయంలో జంతువుల ప్రాణాలకే ప్రమాదం ఏర్పడుతోందని రైతులు చెబుతున్నారు. రాత్రి వేళల్లో లేదా సెలవు రోజుల్లో వైద్య సేవలు లేక మరింత ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొంటున్నారు.కౌతాళం ప్రభుత్వ పశువుల ఆసుపత్రికి శాశ్వత పశు వైద్యుడిని వెంటనే నియమించి, అవసరమైన మందులు, సిబ్బంది అందుబాటులో ఉంచాలని పశుపాలకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి పశువైద్య సేవలను బలోపేతం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఏలూరు జిల్లా లింగపాలెం మండలం ధర్మాజీ గూడెం దగ్గర డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు .



ఏలూరు జిల్లా ,లింగపాలెం ,జులై 15 ధర్మాజీగూడెం గ్రామంలో ఈరోజు ధర్మాజీగూడెం పోలీసు వారు డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రతి వాహనాన్ని ఆపి వాళ్లకి మీ ఇంటి దగ్గర నీకోసం ఎదురు చూసే మీ కుటుంబాలు ఉంటాయని ఎవరూ కూడా నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయరాదని, మద్యం తాగి వాహనాలు నడపకూడదని, ట్రిపుల్ రైడింగ్ , మితిమీరిన వేగం హెల్మెట్ పై అవగాహన కల్పిస్తూ ధర్మాజీగూడెం ఎస్ఐ. కె. వెంకన్న సూచనలు చేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భోగాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) బోర్డులు కనిపించడం లేదు

సమాచారం ప్రతి పౌరుడి హక్కు -- సమాచార హక్కు చట్టం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సంపూర్ణంగా అమలు కావాలి. ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్



భోగాపురం,జూలై 15 )భోగాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఆర్టీఐ ఎక్స్‌ప్రెస్ న్యూస్ పరిశీలించిన సందర్భంగా, సమాచార హక్కు చట్టం--2005 ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో తప్పనిసరిగా ప్రదర్శించాల్సిన ప్రజా సమాచార అధికారి, సహాయ ప్రజా సమాచార అధికారి, మొదటి అప్పీళ్ల అధికారి వివరాలతో కూడిన సమాచార హక్కు చట్టం బోర్డులు కనిపించలేదు.సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 4(1)(బి) ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయం ప్రజలకు అవసరమైన సమాచారాన్ని స్వచ్ఛందంగా వెల్లడిస్తూ, సంబంధిత అధికారుల వివరాలు, ప్రజలకు అందించే సేవలు, చట్టానికి సంబంధించిన ముఖ్యమైన సమాచారం తదితర అంశాలను కార్యాలయంలో స్పష్టంగా ప్రదర్శించడం తప్పనిసరి. ఈ నిబంధనల ప్రధాన ఉద్దేశ్యం ప్రభుత్వ పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడం మరియు ప్రజలకు సమాచారాన్ని సులభంగా అందుబాటులో ఉంచడం.అయితే భోగాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఆర్టీఐ ఎక్స్‌ప్రెస్ న్యూస్ పరిశీలించిన సందర్భంగా,సమాచార హక్కు చట్టం--2005 ప్రకారం తప్పనిసరిగా ప్రదర్శించాల్సిన ప్రజా సమాచార అధికారి,



సహాయ ప్రజా సమాచార అధికారి, మొదటి అప్పీళ్ల అధికారి వివరాలతో కూడిన సమాచార హక్కు చట్టం బోర్డులు కార్యాలయం లోపల గానీ, బయట గానీ ఎక్కడా కనిపించలేదు.దీంతో కార్యాలయానికి వచ్చే ప్రజలు సమాచార హక్కు చట్టం కింద తమకు ఉన్న హక్కులు, సమాచారాన్ని పొందే విధానం,సంబంధిత అధికారుల వివరాలు వంటి అంశాలను సులభంగా తెలుసుకునే అవకాశం లేకుండా పోతున్నట్లు తెలుస్తోంది.ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం అమలు సమర్థవంతంగా జరిగి,ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలంటే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, నిబంధనలకు అనుగుణంగా సమాచార హక్కు చట్టం బోర్డులను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆక్వా రైతుల కోసం తలపెట్టిన చలో భీమవరం ఆక్వా రైతుల మహాధర్నా కార్యక్రమంనకు



ఏలూరు జిల్లా ,చింతలపూడి ,జులై 15 )వై యస్ జగన్ మోహన్ రెడ్డి , ఆక్వా రైతులు కోసం తలపెట్టిన చలో భీమవరం ఆక్వా రైతుల మహా ధర్నా కార్యక్రమం నకు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల అధ్యక్షులు, దూలం నాగేశ్వరరావు , ముదునూరి ప్రసాద్ రాజు , ఏలూరు



నియోజకవర్గ ఇన్చార్జి మామిళ్ళపల్లి జయప్రకాష్ (జె పి ) దెందులూరు నియోజకవర్గ ఇన్చార్జి కొఠారు అబ్బయ్య చౌదరి , ఉంగుటూరు నియోజకవర్గ ఇంచార్జి పుప్పాల వాసు బాబు , భీమవరం నియోజకవర్గ ఇంచార్జి చిన్నమిల్లి వెంకట రాయుడు , చింతలపూడి నియోజకవర్గ ఇంచార్జి కంభం విజయ రాజు ,కామవరపుకోట మండల అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ ,పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## : నిరుద్యోగుల గూడు ప్రభుత్వానికి వినపడదా



ఏలూరు జిల్లా ,కామవరపుకోట ,జులై 15 ధికారంలోకి వచ్చి రెండోళ్ళు అవుతున్న కూటమి ప్రభుత్వం లో నిరుద్యోగుల గోడు వినిపించడం లేదు.అధికారంలోకి రావటానికి సంవత్సరానికి ఒక సారి జాబ్ క్యాలెండర్ ఇస్తాను అన్న సీబీన్ రెండు నెలలకు ఒకసారి అప్పుల క్యాలండర్ వదులుతున్నాడు.నిరుద్యోగ భృతి అనే మాట అయితే పూర్తిగా నిర్వీర్యం చేసేశారు.ఇదే తీరు కొనసాగితే నిరుద్యోగులం అందరం తప్పక కూటమికి మా ఓటుతో బుద్ది చెప్తాము .కామవరపుకోట నిరుద్యోగి భీమిరెడ్డి మణికంఠ

## జంగారెడ్డిగూడెంలో రూ.101 కోట్ల మంచినీటి పథకానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

ఏలూరు జిల్లా,జంగారెడ్డిగూడెం ,జూలై 15 ఏఐఐబీ నిధులతో జంగారెడ్డిగూడెం మంచినీటి ప్రాజెక్టు ప్రారంభం- ఎర్రకాలువ నుంచి ఇంటింటికీ నీరు: సొంగా.రోషన్ కుమార్ చేతుల మీదుగా భారీ ప్రాజెక్టుకు శంకుస్థాపనజంగారెడ్డిగూడెం, జూలై 15: జంగారెడ్డిగూడెం పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు చేపట్టిన భారీ మంచినీటి పథకానికి బుధవారం





శంకుస్థాపన జరిగింది. చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై పనులను ప్రారంభించారురూ.101.16 కోట్లతో మెగా ప్రాజెక్టు ఆసియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ (ఏఐఐబీ) నిధులతో ఈ పథకాన్ని చేపడుతున్నారు. మొత్తం అంచనా వ్యయం రూ.101.16 కోట్లు. ఇందులో రూ.85.38 కోట్లు పథకం నిర్మాణానికి, మిగిలిన రూ.15.78 కోట్లు 7 సంవత్సరాల పాటు నిర్వహణకు జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీకి కేటాయించారు.ఎర్రకాలువ నుంచి ఇంటింటికీ కుళాయి నీరు కొంగువారిగూడెం వద్ద ఉన్న ఎర్రకాలువ జలాశయం నుంచి నీటిని తీసుకుని శుద్ధి చేసిన అనంతరం పట్టణంలోని ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా సరఫరా చేయనున్నారు. ఈ పనులను హైదరాబాద్‌కు చెందిన సి-వెట్ కంపెనీ చేపట్టింది.ఆగిన పనులు మళ్లీ ఊపందుకున్నాయి 2019లో టీడీపీ ప్రభుత్వ హయాంలో ఈ పథకానికి అప్పటి టిడిపి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఏఐఐబీ రూ.2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాన్ని రీ-ఎస్టిమేట్ చేసి నిధులు పెంచి, నేడు మళ్లీ పనులు ప్రారంభించారు.ప్రజల హర్షం ఏళ్లుగా తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న జంగారెడ్డిగూడెం ప్రజలు ఈ పథకం ప్రారంభంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. పథకం పూర్తయితే పట్టణానికి సురక్షితమైన తాగునీరు అందుబాటులోకి వస్తుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ అధికారులు, సి-వెట్ కంపెనీ ప్రతినిధులు, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కౌతాళం గ్రామానికి 21 గోకులం షెడ్లు మంజూరు... పశువైద్యులు ఎక్కడ?

కౌతాళం మండలంలో వైద్య సేవలలేమిపై రైతుల ఆందోళన -- పశువులకు ఏదైనా జరిగితే బాధ్యత ఎవరిది?



కౌతాళం, జూలై 15కౌతాళం గ్రామానికి ప్రభుత్వం 21 గోకులం షెడ్లను మంజూరు చేయడం పశు పోషక రైతులకు ఊరటనిచ్చే పరిణామమే అయినప్పటికీ, మండలంలో ప్రభుత్వ పశువైద్యుడు అందుబాటులో లేకపోవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. కోట్ల రూపాయలతో పశువుల సంరక్షణ కోసం షెడ్లు నిర్మిస్తుండగా, వాటిలో ఉండే గోవులు, గేదెలు, గొర్రెలకు అవసరమైన వైద్య సేవలు కల్పించే వ్యవస్థ లేకపోవడంపై రైతులు ప్రశ్నిస్తున్నారు.మండలంలోని పలు గ్రామాల్లో వేలాది పశువులు రైతుల జీవనాధారంగా ఉన్నాయి. పశువులకు అకస్మాత్తుగా అనారోగ్యం, ప్రమాదాలు, ప్రసవ సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే చికిత్స అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. సమయానికి వైద్యం అందక విలువైన పాడి పశువులు మృత్యువాత పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం గోకులం షెడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నప్పటికీ, వాటికి అనుసంధానంగా వెటర్నరీ వైద్య సేవలను బలోపేతం చేయకపోతే పథకం ఆశించిన ఫలితాలు ఇవ్వదని రైతులు అభిప్రాయపడుతున్నారు. కేవలం భవనాలు నిర్మించడం కాకుండా, శాశ్వత పశువైద్యుడిని నియమించడం, అవసరమైన మందులు, సిబ్బంది, అత్యవసర చికిత్స సౌకర్యాలను కల్పించాలని వారు కోరుతున్నారు.ఈ నేపథ్యంలో రైతులు పలు ప్రశ్నలను లేవనెత్తుతున్నారు.కౌతాళం గ్రామానికి 21 గోకులం షెడ్లలోని పశువులకు అత్యవసర వైద్యం ఎవరు అందిస్తారు? మండలంలో పశువైద్యుడు లేకపోతే పశువులకు ప్రాణనష్టం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారు? ప్రభుత్వం ఈ సమస్యను ఎప్పుడు పరిష్కరిస్తుంది? అనే ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి కౌతాళం మండలానికి శాశ్వత పశువైద్యుడిని నియమించాలని, గోకులం షెడ్లతో పాటు సమర్థవంతమైన పశువైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

## ద్వారకాతిరుమల తెలుగుదేశం పార్టీ మండల సమావేశం



గోపాలపురం నియోజవర్గం ప్రతినిధి జులై 15 రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మరియుగోపాలపురం నియోజకవర్గం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు, ద్వారకాతిరుమలమండల, తెలుగుదేశంపార్టీ మండల సమావేశం రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ ద్వారకాతిరుమలమండల టీడీపీఅధ్యక్షులు లంకసత్యనారాయణ అధ్యక్షతన మండలపార్టీఆఫీస్ మారంపల్లి లో జరిగింది. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థ ఎన్నికలు, మరియు ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం, పార్టీ అభివృద్ధి పై చర్చించారు,ఈ కార్యక్రమం మండల పార్టీ నాయకులు,గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు ముఖ్య కస్టర్డ్,యూనిట్,బూత్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

## రాయదుర్గం కోర్టు సిబ్బంది పై జిల్లా జడ్జి కి ఫిర్యాదు.

రాయదుర్గం/ జూలై 15 )స్థానిక రాయదుర్గం కోర్టు సిబ్బంది ( ప్రాసెసర్ ) హర్షవర్ధన్ పై బుధవారం జిల్లా జడ్జికి ఓ బాధితుడు ఫిర్యాదు చేశారు. ఓ ఫ్యామిలీ కేసు సమన్లు జారీ చేయకుండా అతనే స్వతహాగా దొంగ సంతకం చేశానని హర్షవర్ధన్ అంతా అయిపోయాక సదరు సమన్ల జారి మరొక నేరానికి ముడిపడిన తరువాత ఫోన్ ద్వారా బాధితుడికి చెప్పుకొచ్చాడని ఫోన్ రికార్డింగ్ చూపాడు. ఓ బాధ్యత గల ప్రభుత్వ కోర్టు ఉద్యోగి అధికార దుర్వినియోగానికి పాల్పడం, కోర్టును తప్పుదోవ పట్టించడం, చీటింగ్ లాంటి వ్యవహారాలకు పాల్పడం పై ఓ ఫ్యామిలీ కేసు బాధితుడు అతడి మనోభావాలు దెబ్బతిన్నాయని భావోద్వేగానికి గురై జిల్లా జడ్జికి ఫిర్యాదు చేశాడు. ఇందులో ఈ పని అతనే స్వయంగా చేశాడా, లేక అతనితో మరి ఎవరైనా చేయించారా అని విచారించి ఇందులో కల్పించుకున్న ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ముఖ్యంగా ఓ గొడవ కేసులో ఫ్యామిలీ కేసు సమన్లు తీసుకోవాల్సిన ప్రతివాది వారి ఓ గొడవలో దొంగ సంతకంలో గల పేరుని ఉచ్చరించి గొడవ చేయించడం జరిగింది. తీరా ఇదంతా తప్పించడానికి చేస్తున్నారా.? కోర్టు ఉద్యోగు తప్పు చేశాడు అన్నది జిల్లా జడ్జికి చేశామన్నారు. వీటిపై జిల్లా ఎస్పీకి కూడా ఫిర్యాదు చేస్తామని వారు పేర్కొన్నారు.

## జర్నలిస్టులపై దాడిని ఖండిస్తూ ఏపీజేఎఫ్ ఆధ్వర్యంలో ఆర్డిఓ కు వినతి పత్రం



సూళ్లూరుపేట జూలై 15తిరుపతి స్టాఫ్ రిపోర్టర్ తిరుపతిలో సోమవారం జర్నలిస్టులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ బుధవారం ఏపీజేఎఫ్ (ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు ఫోరం) ఆధ్వర్యంలో సూళ్లూరుపేట ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీజేఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు రమణయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన జర్నలిస్టులపై దాడులు జరగడం అత్యంత దురదృష్టకరమని తెలిపారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని భవిష్యత్తులో ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీజేఎఫ్ నాయకులు జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీజేఎఫ్ జర్నలిస్ట్ సిద్దయ్య, గురవయ్య, ముని రాజా, సుబ్రహ్మణ్యం, మణి, సురేంద్ర, కిషోర్, రాజా, పెంచలయ్య, సుధాకర్ , రవి పాల్గొన్నారు.

## ముదిగల్లులో ఎలుగుబంట్ల కలకలం.. అప్రమత్తమైన అటవీశాఖ!

## ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు: ఎఫ్ఆర్వో రామచంద్రుడు

కళ్యాణదుర్గం ప్రతినిధి బి గోవిందు జులై 16కళ్యాణదుర్గం.మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లు గ్రామంలో గత కొన్ని రోజులుగా ఎలుగుబంట్ల సంచారం కొనసాగుతుండటంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో అటవీశాఖ అధికారులు







అప్రమత్తమై గ్రామంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.సోమ, మంగళ, బుధవారాల్లో అటవీశాఖ సిబ్బంది గ్రామ పరిసర కొండ ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ చేపట్టారు. బుధవారం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (ఎఫ్ఆర్వో) రామచంద్రుడు ముదిగల్లు గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. గ్రామస్తులతో సమావేశమై ఎలుగుబంట్ల సంచారంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అడవి జంతువుల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు. గ్రామస్తులు కూడా అప్రమత్తంగా ఉండాలని, ఒంటరిగా కొండ ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎలాంటి సమస్య తలెత్తినా వెంటనే అటవీశాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.ఎలుగుబంట్ల సంచారంతో గ్రామంలో ఆందోళన నెలకొన్నప్పటికీ, అటవీశాఖ పర్యవేక్షణతో ప్రజల్లో కొంత ఊరట కనిపిస్తోంది. అయితే అడవి మృగాల సంచారం పూర్తిగా నియంత్రించే వరకు అధికారులు నిఘాను కొనసాగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సమాన హక్కులు -- సమాన అవకాశాల కోసం బహుజన గళం మార్మోగనుంది! - ఆర్.పి.ఎస్‌డ ఆర్.ఈ.ఎఫ్



కళ్యాణదుర్గంప్రతినిధి బి గోవిందు జులై 15జూలై 19న నంద్యాలలో గ్రేటర్ రాయలసీమ బహుజన ఉద్యోగుల న్యాయభేరి సభ.85% బహుజనుల ఐక్యతే భారత భవిష్యత్తుకు బలమైన పునాదిసమాన హక్కులు -- సమాన అవకాశాల కోసమే నంద్యాలలో న్యాయభేరి .జూలై 19న నంద్యాలలో మార్మోగనున్న బహుజన గళంసామాజిక న్యాయం కోసం బహుజనుల ఐక్య వేదికఅంబేద్కర్ ఆశయ సాధనకు బహుజనుల మహాసభడాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనకు, సామాజిక న్యాయం మరియు సమాన అవకాశాల కోసం బహుజనులు ఐక్యంగా ముందుకు రావాలని ఆర్.పి.ఎస్‌డ ఆర్.ఈ.ఎఫ్ పిలుపునిచ్చింది. జూలై 19న నంద్యాల గోల్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే "గ్రేటర్ రాయలసీమ బహుజన ఉద్యోగుల న్యాయభేరి సభ"ను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.ఈ సందర్భంగా బహుజన ఉద్యోగులు సురేష్ బాబు, రాజన్న, గోవింద నాయక్,రవి శంకర్ మాట్లాడుతూ డా దేశ జనాభాలో 85 శాతం ఉన్న బహుజనుల ఐక్యతే భారత భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తుందని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణ, న్యాయవ్యవస్థలో సమాన అవకాశాలు, సామాజిక న్యాయం సాధనే సభ ప్రధాన లక్ష్యమని తెలిపారు.సభలో బహుజన ఉద్యోగులు, న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు, వివిధ సామాజిక సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని బహుజన హక్కులపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేయనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.జూలై 19న నంద్యాలలో మార్మోగనున్న బహుజన ఉద్యోగుల న్యాయభేరి విజయవంతం చేయడంలో భాగంగా కళ్యాణదుర్గం ప్రాంత ఉద్యోగులను తరలిరావాలని పిలుపునిస్తూ పోస్టర్లను, కరపత్రాలను ఆవిష్కరించిన రాష్ట్ర కో కన్వీనర్ బాలా రామ మోహన్, ఈ సందర్భంగా రవి ప్రసాద్, బాలా ప్రసాద్,మల్లికార్జున,కైరేవు చిత్తయ్య ,యర్రంపల్లి చిత్తయ్య,పి.సురేష్ కుమార్,యువ నాయకులు పవన్ తదితరులు ఛలో నంద్యాల జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

Printed, Polished, Owned by BESTHA SHIVA RAMUDU & Printed UTTEJITA PRINTERS H.NO -801, BUDHAWAR PETA, KURNOOL, ANDHRA PRADESH - 518001. APTEL2023/88704 & Published at D.No.4-458, PAIGEAR, NANDAVARAM, V&P. KURNOOLD.T. (A.P)-518343,CELL:9494741301.